తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :03, సంచిక :65 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, శనివారం ఆగస్టు 30, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur



## జిఎస్టీ సవరణల నష్టాన్ని కేంద్రమే భరించాలి

### రాష్ట్రాల ఆదాయం దెబ్బతినకుండా చూడాలి

**- జిఎస్టీ కౌన్సిల్ భేటీలో పలు రాష్ట్రాల ఆర్థికమంత్రుల డిమాండ్**

**న్యూఢిల్లీ,ఆగస్టు 29(తెలుగు-వెలుగు):** కేంద్రం వస్తు సేవల పన్ను జిఎస్‌టి రేటు నిర్మాణాన్ని సవరించడంతో ఆదాయ నష్టాన్ని ఎదుర్కొంటున్న రాష్ట్రాలకు పరిహారం చెల్లించాలని ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు శుక్రవారం డిమాండ్ చేశాయి. జిఎస్‌టి రేటు నిర్మాణ సవరణ ప్రతిపాదనతో రాష్ట్రాలకు సుమారు రూ. 1. 5కోట్ల నుండి రూ. 2 లక్షల కోట్ల వరకు ఆదాయ నష్టం వాటిల్లుతోందని పేర్కొన్నాయి. ఎనిమిది రాష్ట్రాలైన హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, కర్నాటక, కేరళ,పంజాబ్, తమిళనాడు, తెలంగాణ మరియు పశ్చిమబెంగాల్ రాష్ట్రాల ఆర్థికమంత్రులు మిగతాది 2లో...

# జిఎస్టీ రేట్ రేషనలైజేషన్‌తో రెవెన్యూపై ప్రభావం

### రాష్ట్రాలు బలపడితేనే..దేశం పటిష్టంగా ఉంటుంది



**జిఎస్టీ నష్టాలకు కేంద్రమే ప్రత్యామ్నాయం చూడాలి**

**తెలంగాణ డిప్యూటి సిఎం భట్టి డిమాండ్**

**న్యూఢిల్లీ,ఆగస్టు 29(తెలుగు-వెలుగు):** రేట్ రేషనలైజేషన్ పేరుతో రాష్ట్రాలకు రెవెన్యూ తగ్గే ప్రమాదం ఉందని డిప్యూటీ-సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఫెడరల్ స్ఫూర్తితో కేంద్రం వ్యవహరించాలని అన్నారు. ఢిల్లీలో జరిగిన సమావేశంలో జిఎస్టి రేషనలైజేషన్ అంశంపై సుదీర్ఘ చర్చ జరిగిందన్నారు. ఈ సందర్భంగా భట్టి మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులు బాగేంటేనే.. దేశం బాగుంటుందని తెలియజేశారు. రేషనలైజేషన్‌ను ఆహ్వానిస్తూనే రాష్ట్రాలకు జరిగే నష్టానికి.. పరిహారం చెల్లించే మార్గాలను కేంద్రం మిగతా2లో...

## రుషికొండ ప్యాలెస్ వినియోగిస్తాం




**బెడ్ రూమ్‌లు, బాత్ రూమ్‌లు చూసి విస్తుపోయిన పవన్ కల్యాణ్**

**విశాఖ పర్యటనలో ఉన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

**మంత్రులు, జనసేన ఎమ్మెల్యేలతో కలిసి రుషికొండ ప్యాలెస్ ను పరిశీలించిన వైనం**

**ఈ ప్యాలెస్ పై అసెంబ్లీలో చర్చ జరగాల్సిన అవసరం ఉందన్న పవన్**


## రాష్ట్ర ప్రగతిలో సీఏలు మార్గదర్శకులు కావాలి

**2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యమన్న మంత్రి నారా లోకేశ్**

**రాష్ట్ర అభివృద్ధిలో చార్టర్డ్ అకౌంటెంట్లు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని వ్యాఖ్య**

**ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణకే కట్టుబడి ఉన్నామన్న లోకేశ్**

**అమరావతి,ఆగస్టు 29(తెలుగు-వెలుగు):** 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఈ బృహత్తర ప్రయాణంలో చార్టర్డ్ అకౌంటెంట్లు (సీఏలు) కేవలం భాగస్వాములుగా కాకుండా మార్గదర్శకులుగా నిలవాలని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. మిగతాది 2లో...




## నేటి నుంచి తెలంగాణ అసెంబ్లీ

**కాళేశ్వరం, బిసి రిజర్వేషన్లపై చర్చపర్యాట్లను సమీక్షించిన స్పీకర్**






## జపాన్, భారత్ కలిస్తే అద్భుతాలే

2లో.

**: టోక్యోలో మోదీ**

**టోక్యోలో ఇండియా-జపాన్ ఎకనామిక్ ఫోరంలో ప్రధాని మోదీ ప్రసంగం**

**ప్రపంచమంతా భారత్ వైపే చూస్తోందన్న ప్రధాని**

**త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతామని ధీమా**

# హైదరాబాద్‌లో నిమజ్జన సందడి

## ట్యాంక్‌బండ్‌పై ఆంక్షలు అమలు

**హైదరాబాద్, 29(తెలుగు-వెలుగు):** హైదరాబాద్ మహానగరంలో గణేష్ నిమజ్జనాలు ప్రారంభం అయ్యాయి. శుక్రవారం ట్యాంక్ పరిసర ప్రాంతాల్లో వినాయక నిమజ్జనాలు ప్రారంభమయ్యాయి. గణేష్ నిమజ్జనాల సందర్భంగా శుక్రవారం నుంచి సెప్టెంబర్ 5 వరకు ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. నిమజ్జనానికి వచ్చే విగ్రహాలను బట్టి ఎన్టీఆర్ మార్గ్, పీపుల్స్ ప్లాజా పీవీఎన్ఆర్ మార్గ్‌లలో మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి వరకు మిగతా2లో...





## స్కాలర్‌షిప్ బకాయిలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం : కేటీఆర్

**హైదరాబాద్,ఆగస్టు 29(తెలుగు-వెలుగు):** స్కాలర్‌షిప్ బకాయిలపై అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని నిజాం కాలేజీ విద్యార్థిని సుమన ఎక్స్ వేదికగా కేటీఆర్‌కు అభ్యర్థన చేయగా.. మిగతా2లో...

## మెరుగైన బోధన దిశగా ప్రమాణాలు

**అన్ని విద్యా సంస్థల్లో ఫేషియల్ రికగ్నేషన్**

**విద్యాశాఖపై ఐసీసీలో సీఎం రేవంత్ సమీక్ష**




**హైదరాబాద్,ఆగస్టు 29(తెలుగు-వెలుగు):** పాఠశాలలు మొదలు విశ్వ విద్యాలయాల వరకు ప్రతి విద్యా సంస్థలోనూ మెరుగైన బోధన సాగాలని.. విద్యా బోధనలో నాణ్యత ప్రమాణాలు మరింతగా పెంచాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రొఫెషినల్ కోర్సులు బోధించే కళాశాలల్లో విద్యార్థులు, బోధన సిబ్బందికి ఫేషియల్ రికగ్నేషన్ తప్పనిసరి చేయాలని సీఎం ఆదేశించారు. పాఠశాల నుంచి విశ్వవిద్యాలయాల వరకు విద్యా బోధనలో నాణ్యతా ప్రమాణాలు మరింత పెంచాలని రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. ముఖ గుర్తింపుతో హాజరు శాతం మెరుగవడంతో పాటు- ప్రొఫెషనల్ విద్యాసంస్థల్లో లోటు-పాట్లను అరికట్టవచ్చున్నారు. విద్యాశాఖపై ఐసీసీలో సీఎం సమీక్ష నిర్వహించారు. విద్యాశాఖ పరిధిలో అదనపు గదులు, వంట గదులు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణం వేర్వేరు విభాగాలు చేపట్టడం సరికాదని సీఎం అభిప్రాయపడ్డారు. మిగతాది 2లో...

# ఆగని వానలు

- అల్పపీడనంకు అనుబంధంగా ఆవర్తనం..
- ఏపీ, తెలంగాణకు మరో వారం రోజులపాటు భారీ వర్షాలే
- ఛత్తీస్‌గఢ్‌లో అల్పపీడనం ప్రభావంతో విస్తారంగా వర్షాలు
- ఏపీలోని 6 ప్రధాన పోర్టుల్లో మూడో ప్రమాద సిగ్నల్ జారీ

ఉత్తర తెలంగాణ జిల్లాల్లో కుండపోత వానల అంచనా



తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# జిఎస్టీ సవరణల నష్టాన్ని కేంద్రమే భరించాలి

(మొదటి పేజి తరువాయి)

సెప్టెంబర్ 3 మరియు 4 తేదీల్లో జరిగే తదుపరి జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో తమ ప్రతిపాదనను సమర్పించాలని నిర్ణయించారు. రేటు- నిర్మాణ సవరణ, ఆదాయ నష్టాన్ని సమతుల్యం చేయడానికి అల్ట్రా లగ్జరీ, సిగరెట్ వంటి వస్తువులపై ప్రతిపాదిత 40శాతం రేటుతో పాటు అదనపు సుంకాన్ని విధించాలని సూచించాయి. ఈ లెవీ నుండి వచ్చే ఆదాయాన్ని రాష్ట్రాల మధ్య పంపిణీ చేయాలని ప్రతిపక్షపాలిత రాష్ట్రాలు డిమాండ్ చేస్తున్నాయి. ఆదాయ భద్రతను లెక్కించడానికి బేస్ ఇయర్‌ను 2024-25గా నిర్ణయించాలని ఎనిమిది రాష్ట్రాలు డిమాండ్ చేశాయి. ప్రతిపాదిత అదనపు లెవీ విధించిన తర్వాత కూడా లోటు ఉంటే, కేంద్ర ప్రభుత్వం అదనపు లెవీ భవిష్యత్ రసీదులకు బదులుగా సెక్యూరిటీ- కల్పించబడిన రుణాలను సేకరించాలని రాష్ట్రాలు తమ ప్ర తిపాదనలో పేర్కొన్నాయి.

# జపాన్, భారత్ కలిస్తే అద్భుతాలే: టోక్యోలో మోదీ

**టోక్యో, ఆగస్టు 29(తెలుగు-వెలుగు):**భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రపంచ దేశాలు కేవలం మన వృద్ధిని గమనించడమే కాకుండా మనపై గట్టి నమ్మకంతో ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. త్వరలోనే భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జపాన్ పర్యటనలో ఉన్న మోదీ... టోక్యోలో జరిగిన ఇండియా-జపాన్ ఎకనామిక్ ఫోరంలో ప్రసంగించారు.ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... "ప్రస్తుతం భారతదేశంలో రాజకీయ స్థిరత్వం, ఆర్థిక స్థిరత్వం, పారదర్శక విధానాలు ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ మనదే" అని స్పష్టం చేశారు. దేశంలో పెట్టుబడులు కేవలం పెరగడమే కాకుండా, అవి రెట్టింపు అవుతున్నాయని ఆయన వివరించారు. భారత్, జపాన్ మధ్య భాగస్వామ్యం కేవల ం వ్యూహా త్మకమే కాదని, అదొక స్మార్ట్ బంధమని ప్రధాని అభివర్ణించారు. ఆసియా శతాబ్దంలో స్థిరత్వం, వృద్ధి, శ్రేయస్సును నిర్దేశిస్తుందని ఆయన అన్నారు.సాంకేతిక రంగంలో భారత్, జపాన్ కలిసి పనిచేసే అవకాశాలపై మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఏఐ, సెమీకండక్టర్లు, క్వాంటం కంప్యూటింగ్, బయోటెక్, అంతరిక్ష రంగాల్లో భారత్ ఎంతో ధైర్యమైన, ప్రతిష్టాత్మకమైన కార్యక్ర మాలు చేపట్టింది. జపాన్ సాంకేతికత, భారత ప్రతిభావంతుల మేధస్సు కలిస్తే ఈ శతాబ్దపు సాంకేతిక విప్లవానికి నాయకత్వం వహించవచ్చు" అని మోదీ తెలిపారు. ఈ రెండు దేశాల ఉమ్మడి ప్రయోజనాలు ఉమ్మడి శ్రేయస్సుగా మారాయని, జపాన్ వ్యాపారాలకు భారత్ ఒక మంచి వేదిక అని ఆయన పేర్కొన్నారు.

# మెరుగైన బోధన దిశగా ప్రమాణాలు

(మొదటి పేజి తరువాయి)

నిర్మాణాల నాణ్యతా ప్రమాణాలు, పర్యవేక్షణ, నిధుల మంజూరు, జవాబుదారీతనం కోసం ఒకే విభాగం కింద ఉండాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం బిల్లుల చెల్లింపును గ్రీన్ ఛానల్‌లో చేప ట్టాలని.. ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. కం-టైనర్ కిచెన్లకు ప్రాధాన్య మివ్వాలని తెలిపారు. కంటైనర్లపై సోలార్ ప్యానెళ్లతో అవసరమైన విద్యుత్ వినియోగించుకోవచ్చని సూచించారు. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అవసరమైతే కాంట్రాక్టు పద్ధతిలో వ్యాయామ ఉపాధ్యాయులను నియమించే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న విద్యా, సంక్షేమ వసతుల అభివృద్ధి సంస్థ కిందనే రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థల నిర్మాణాలు కొనసాగాలని సీఎం ఆదేశించారు. ఈ సంస్థకు అవసరమైన ఇంజినీరింగ్, ఇతర సిబ్బందిని ఇతర విభాగాల నుంచి వెంటనే డిప్యూటేషన్‌పై తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపును గ్రీన్ ఛానల్‌లో చేపట్టాలని... ఈ విషయంలో ఎటువంటి అలసత్వం చూపొద్దని సీఎం అన్నారు. తెలంగాణలోని మహిళా కళాశాలలు, బాలికల పాఠశాలల్లో మూత్రశాలలు, మరుగు దొడ్లు, ప్రహరీల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. కం-టైనర్ కిచెన్లకు ప్రాధా న్యమివ్వాలని.. కం-టైనర్లపైన సోలార్ ప్యానెళ్లతో అవసరమైన విద్యుత్ వినియోగించుకోవచ్చని సీఎం తెలిపారు. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం సూచించారు.

# జిఎస్టీ రేట్ రేషనలైజేషన్‌తో రెవెన్యూపై ప్రభావం

(మొదటి పేజీ తరువాయి)



ఆలోచించాలని కోరారు. సెప్టెంబర్ 3న మరోసారి ఢిల్లీలో 8 రాష్ట్రాల ఆర్థిక మంత్రులు, జీఎస్టి కౌన్సిల్ సమావేశంలో తమ డిమాండ్లు లేవనెత్తాలని కేంద్రం నిర్ణయం తీసుకోవాలని భట్టి విక్రమార్క సూచించారు. జీఎస్టీ సంస్కరణలతో తెలంగాణ రాష్ట్రానికి రూ. 7వేల కోట్లు- నష్టం వస్తుందని అంచనా ఉన్నట్లు- మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. దిల్లీలో జరిగిన 'జీఎస్టీ సంస్కరణలపై ప్రతిపక్ష పార్టీ పాలిత రాష్ట్రాల సమావేశం'లో ఆయన పాల్గొన్నారు. తెలంగాణ తరఫున భట్టి విక్రమార్క హాజరుకాగా.. తమిళనాడు, కర్ణాటక, కేరళ, పశ్చిమ బెంగాల్, పంజాబ్, ఝార్ఖండ్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల ఆర్థిక మంత్రు లు హాజరయ్యారు. జీఎస్టీ సంస్కరణలతో కలిగే నష్టానికి పరిహారం చెల్లించాలని ఈ సందర్భంగా మంత్రులు డిమాండ్ చేశారు. కొత్త జీఎస్టీ ప్రతిపా దనలతో మొత్తంగా రూ. 2లక్షల కోట్ల వరకు నష్టం వాటిల్లుతుందని అంచనా వేశారు. జీఎస్టీ కౌన్సిల్ భేటీలో తమ ప్రతిపాదనలు సమర్పిస్తామని చెప్పారు.

# భారీ వర్షాలకు రూ.374 కోట్ల నష్టం:మంత్రి సీతక్క



**హైదరాబాద్,ఆగస్టు 29(తెలుగు-వెలుగు):** రాష్ట్రంలో భారీ వర్షాలకు దెబ్బతిన్న పంచాయతీరాజ్ రహదారులను వీలైనంత త్వరగా పునరుద్ధరించాలని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలకు రహదారులు దెబ్బతిన్న నేపథ్యంలో సీతక్క పంచాయతీరాజ్ ఇఎన్‌సి ఎన్. అశోక్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులతో శు క్రవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. దెబ్బతిన్న రహదారుల వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 1291 ప్రాంతాల్లో రహదారులు, కల్వర్టులు దెబ్బతిన్నట్లు ఇంజినీరింగ్ అధికారులు మంత్రికి నివేదించారు. వీటి తాత్కాలిక మరమ్మత్తుల కోసం రూ. 22.71 కోట్లు, శాశ్వత మరమ్మత్తుల కోసం రూ. 352 కోట్లు, మొత్తంగా గ్రామీణ రహదారుల పునరుద్ధరణకు రూ. 374.71 కోట్లు అవసరమని ప్రాథమికంగా అంచనా వేసినట్లు తెలిపారు.మొత్తం 22 గ్రామాలకు రాకపోకలు దెబ్బతినగా, వాటిలో 14 గ్రామాలకు తాత్కాలికంగా రహదారులను పునరుద్ధరించామని వెల్లడించారు. మిగిలిన గ్రామాలకు పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నట్లు ఇఎన్‌సి అశోక్ మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజలకు రవాణా ఇబ్బందులు లేకుండా వీలైనంత త్వరగా రహదారుల పునరుద్ధరణ పనులు చేపట్టాలని ఆదేశించారు. రాకపోకలు పూర్తిగా దెబ్బతిన్న గ్రామాలకు యుద్ధ ప్రాతిపదికన రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. వర్షాలకు తడిచి కూలే ప్రమాదం ఉన్న పంచాయతీరాజ్ భవనాలను తక్షణం ఖాళీ చేయించాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు వేగంగా చేపట్టాలని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

# రాష్ట్ర ప్రగతిలో సీఏలు మార్గదర్శకులు కావాలి

**(మొదటి పేజీ తరువాయి)**

విశాఖపట్నంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) నిర్వహించిన 'అర్థసమృద్ధి%-%2025' సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.జ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థను నిర్మించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని లోకేశ్ తెలిపారు. సీఏలు కేవలం ఖాతా పుస్తకాలు సరిచూసే ఆడిటర్లు మాత్రమే కాదని, బాధ్యతకు, జవాబుదారీతనానికి ప్రతిరూపాలని అన్నారు. రాష్ట్రాభివృద్ధికి బ్రాండ్ అంబాసడర్లుగా మారి, ప్రభుత్వ విధానాల రూపకల్పనలో నైతిక సలహాలు అందించాలని కోరారు. విశాఖపట్నంలో అకౌంటింగ్, ఆడిటింగ్ రంగంలో ఒక 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటుకు ఐసీఏఐ చొరవ చూపాలని సూచించారు.

**ఒకే రాజధాని.. ప్రాంతీయ అభివృద్ధి**

'ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ' అనే నినాదంతో తాము ముందుకెళ్తున్నామని లోకేశ్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశామని వివరించారు. అనంతపురంలో ఆటోమోటివ్, కర్నూలులో పునరుత్పాదక ఇంధనం, చిత్తూరులో ఎలక్ట్రానిక్స్, ఉత్తరాంధ్రలో ఐటీ, ఫార్మా రంగాలకు ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. మరో ఏడాదిలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పూర్తయితే విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల స్వరూపం పూర్తిగా మారిపోతుందని ధీమా వ్యక్తం చేశారు.

**పాలనలో సాంకేతికతకు పెద్దపీట**

పరిపాలనలో కృత్రిమ మేధస్సు (ఏఐ) వినియోగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి తెలిపారు. ఏఐ ఆధారిత పాలన ద్వారా ప్రజలకు మెరుగైన, వేగవంతమైన సేవలు అందించేందుకు టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్‌తో ఒప్పందం చేసుకున్నామన్నారు. ఇప్పటికే 'మనమిత్ర' ద్వారా 700 రకాల పౌర సేవలను వాట్సాప్ ద్వారా అందిస్తున్నామని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ విధానాల వల్లే గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి దిగ్గజ సంస్థలు విశాఖకు వస్తున్నాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఐసీఏఐ ఉపాధ్యక్షుడు ప్రసన్నకుమార్, ఇతర ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

# రుషికొండ ప్యాలెస్ వినియోగిస్తాం

**బెడ్ రూమ్‌లు, బాత్ రూమ్‌లు చూసి విస్తుపోయిన పవన్ కల్యాణ్**

**విశాఖ పర్యటనలో ఉన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

**మంత్రులు, జనసేన ఎమ్మెల్యేలతో కలిసి రుషికొండ ప్యాలెస్ ను పరిశీలించిన వైనం**

**ఈ ప్యాలెస్ పై అసెంబ్లీలో చర్చ జరగాల్సిన అవసరం ఉందన్న పవన్**



**అమరావతి,ఆగస్టు 29(తెలుగు-వెలుగు):**

జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గత ప్రభుత్వ హయాంలో రుషికొండపై నిర్మించిన ప్యాలెస్ ను పరిశీలించి తీవ్ర ఆశ్చర్యం వ్యక్తం చేశారు. విశాఖపట్నం పర్యటనలో ఉన్న పవన్ కల్యాణ్... మంత్రులు, జనసేన ఎమ్మెల్యేలతో కలిసి రుషికొండకు చేరుకున్నారు. భవనాల లోపల ఉన్న అత్యంత విలాసవంతమైన బెడ్ రూమ్‌లు, బాత్ రూమ్‌లను చూసి విస్తుపోయారు. ప్రజాధనంతో ఇలాంటి ప్యాలెస్ లు అవసరమా? అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ రుషికొండ ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని పవన్ కల్యాణ్‌కు వివరించారు. గతంలో ఇక్కడ హరిత రిసార్ట్స్ ఉన్నప్పుడు ప్రభుత్వానికి ఏటా సుమారు ఏడు కోట్ల రూపాయల ఆదాయం వచ్చేదని తెలిపారు. కానీ, ఇప్పుడు ఈ కొత్త భవనాల నిర్వహణకే దాదాపు కోటి రూపాయల బిల్లులు బకాయి పడిన దుస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భవనాల నిర్మాణంపై ఇప్పటికే గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు నడుస్తోందని అధికారులు పవన్‌కు తెలిపారు. పరిస్థితిని సమీక్షించిన అనంతరం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ "ప్రకృతితో పెట్టుకుంటే ఉన్నది కూడా పోతుంది" అని వ్యాఖ్యానించారు. రుషికొండ భవనాల నిర్మాణం, ఖర్చు, పర్యావరణ విధ్వంసం వంటి అన్ని అంశాలపై శాసనసభ వేదికగా చర్చ జరగాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ నిర్మాణాలను పరిశీలించడానికి ప్రయత్నిస్తే పోలీసులు అడ్డుకున్నారని గుర్తుచేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా, వాస్తవ పరిస్థితులను ప్రజల ముందు ఉంచేందుకు వచ్చానని తెలిపారు. పాడైపోతున్న భవనాలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# ఆగని వానలు

**హైదరాబాద్,ఆగస్టు 29(తెలుగు-వెలుగు):**తెలుగు రాష్ట్రాలను వర్షాలు ఇప్పట్లో వీడేలా కనిపించడం లేదు. ఛత్తీస్‌గఢ్ పరిసర ప్రాంతాల్లో కేంద్రీకృతమైన అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మరో వారం రోజుల పాటు వర్షాలు కొనసాగుతాయని వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది.అనుబంధంగా ఉపరితల ఆవర్తనం, రుతుపవన ద్రోణి కూడా కొనసాగుతుండటంతో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది.ఆంధ్రప్రదేశ్‌లోని ఆరు జిల్లాల్లో దీని ప్రభావం అధికంగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు, ఏలూరు, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముందుజాగ్రత్త చర్యగా రాష్ట్రంలోని ఆరు ప్రధాన ఓడరేవుల్లో మూడో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని అధికారులు గట్టిగా హెచ్చరించారు. మరోవైపు, తెలంగాణలోనూ వర్షాలు విస్తారంగా కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాలైన ఆదిలాబాద్, కొమురంభీం, మంచిర్యాల, భూపాలపల్లి, మహబూబాబాద్, ములుగు జిల్లాల్లో అతి భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. కొన్ని ప్రాంతాల్లో 20 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేసింది.

# స్కాలర్‌షిప్ బకాయిలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

ఆయన స్పందించారు. ఈ అంశాన్ని తన దృష్టికి తీసుకొచ్చినందుకు థ్యాంక్యూ చెప్పారు కేటీఆర్.విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో మీరు అత్యంత చురుకైన నాయకులలో ఒకరు. నిజాం కళాశాల పూర్వ విద్యార్థిగా, మీరు ఎక్స్ వేదికగా మా సమస్యలను ముందుగానే పరిష్కరించారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌ల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని మేము మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాము అని సుమన అనే విద్యార్థిని ట్వీట్ చేశారు.ఇటీవలే నేను నిజాం కాలేజీ నుంచి డిగ్రీ పూర్తి చేశాను. టీసీ తీసుకునేందుకు వెళ్తే.. ఆర్టీఎఫ్ రూ. 28 వేలు, ఎంటీఎఫ్ రూ. 14 వేలు చెల్లించాలని అడిగారు. ఇప్పటి వరకు తమకు ఫైనల్ ఇయర్ స్కాలర్‌షిప్ చెల్లించలేదు. మాది మధ్య తరగతి కుటుంబం.. దయచేసి తక్షణమే స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయాలని కోరుతున్నట్లు సుమన్ ప్రభుత్వాన్ని కోరారు.

# హైదరాబాద్‌లో నిమజ్జన సందడి

(మొదటి పేజీ తరువాయి)

ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయి.ట్రాఫిక్ డైవర్షన్లు ఏర్పాటు- చేశారు. సికింద్రాబాద్ నుంచి వచ్చే వాహనాలను కవాడిగూడ మీదుగా దారి మళ్లించారు. ట్యాంక్ బండ్, ఎన్టీఆర్ స్టేడియం దగ్గర నిమజ్జనాల కోసం క్రేన్లను ఏర్పాటు చేశారు. నిమజ్జనం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నిమజ్జన ఊరేగింపునకు సీసీ కెమెరాలు, డ్రోన్లు, కోడ్ స్కిక్కర్లతో పర్యవేక్షిస్తున్నారు. గణేశ్ నిమజ్జనం సందర్భంగా శుక్రవారం నుంచి హైదరాబాద్ మహానగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు- పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. ఈ ట్రాఫిక్ ఆంక్షలు సెప్టెంబర్ 5వ తేదీ వరకు కొనసాగుతాయని తెలిపారు. ప్రతి రోజూ మధ్యాహ్నం 3:00 గంటల నుంచి అర్ధరాత్రి వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని వెల్లడించారు. ఎన్టీఆర్ మార్గ్, పీపుల్స్ ఎలాజా, పీవీఎన్ఆర్ మార్గ్ వద్ద వినాయకుని విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు- చేశామన్నారు.

# నేటి నుంచి తెలంగాణ అసెంబ్లీ

**కాళేశ్వరం, బిసి రిజర్వేషన్లపై చర్చ**

**ఏర్పాట్లను సమీక్షించిన స్పీకర్**

**హైదరాబాద్,ఆగస్టు 29(తెలుగు-వెలుగు):** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు శనివారం నుంచి అంటే.. ఆగస్టు 30వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికతోపాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై చర్చించ నున్నారు. తొలిరోజు దివంగత జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు సంతాపం ప్రకటిస్తారు.

నేటి నుండి ప్రారంభం కానున్న తెలంగాణ రాష్ట్ర శాసన సభ, శాసనమండలి సమావేశాల నేపథ్యంలో నిర్వా హణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీసుశాఖ ఉన్నతాధికారుల తో శాసనసభ భవనంలోని స్పీకర్ ఛాంబర్ లో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ముంద స్తు సమావేశం నిర్వహించారు. శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , డిప్యూటీ- చైర్మన్ శ్రీ బండా ప్రకాష్ ముదిరాజ్ ,లెజిస్లేటివ్ సెక్రటరీ డా. వి. నరసింహా చార్యులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెక్రటరీ రఘునందన్ రావు,



అడిషనల్ సెక్రటరీ (ఫైనాన్స్)- రాయ రవి, డైరెక్టర్ (ప్రోటోకాల్)- శివలింగయ్య హాజరయ్యారు. హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ- రవి గుప్తా, మహేష్ భగవత్, విక్రమ్ సింగ్ మాన్, సైబరాబాద్,రాచకొండ కమిషనర్లు సుధీర్ బాబు, అవినాష్ మహంతి, ఇంటెలి జెన్స్ ఐజి- కార్తికేయ, అసెంబ్లీ ఛీఫ్ మార్షల్- కర్ణాకర్, కౌన్సిల్ చీఫ్ మార్షల్ సంజీవ రెడ్డిలు హాజరయ్యారు.

## వ్యవహారిక భాషోద్యమ మూల పురుషుడు గిడుగు: ఎమ్మెల్యే నల్లమిల్లి





**తెలుగు-వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):**తెలుగు వాడుక భాష ఉద్యమ పితామహుడు, వ్యవహారిక బాషోద్యమ మూల పురుషుడు గిడుగు రామ్మూర్తి అని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.శుక్రవారం అనపర్తి ఎంపీడీవో కార్యాలయంలో గిడుగు రామమూర్తి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే నల్లమిల్లి నివాళు లర్పించారు.నేడు ఆంగ్ల భాష మోజులో పడి పిల్లలు కూడా తెలుగు భాష మర్చిపోతున్న నేపథ్యంలో తల్లి భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని ఎమ్మెల్యే నల్లమిల్లి అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మండ రామకృష్ణారెడ్డి, సర్పంచ్ వారా కుమారి,జుత్తుక సూర్య కుమారి, మాజీ జెడ్పీటీసీ కర్రి శేషారత్నం,పోతంశెట్టి సుభాషిణి ఇంకా పలువురు ఎన్డిఏ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో బాల్య వివాహాలు చట్ట విరుద్ధం: సివిల్ కోర్ట్ జడ్జి రెడ్డి ప్రసన్న



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో(అనపర్తి):**సమాజంలో బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని, చిన్న వయసులోనే బాలికలకు వివాహం చేయడం వల్ల ఆరోగ్య సమస్యలు, పుట్టే పిల్లలు పౌష్టికాహార లోపంతో ఉంటారని అనపర్తి జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జి రెడ్డి ప్రసన్న అన్నారు.శుక్రవారం అనపర్తి జడ్పీ బాలికోన్నత పాఠశాలలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్జి రెడ్డి ప్రసన్న మాట్లాడుతూ బాల్య వివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని బాల్య వివాహం చేస్తున్న అటూఇటూ తల్లిదండ్రులు, అర్చకులు, వివాహానికి హాజరైన బంధువుల పై కూడా కేసులు నమోదు అవుతాయని తెలిపారు. బాల్య వివాహం చేసిన,చేసుకున్న, ప్రోత్సహించిన రెండేళ్ళు జైలు శిక్ష,రూ. లక్ష జరిమానా విధించడం జరుగుతుందని ఈ విషయాలన్నిటిపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీను నాయక్, హెచ్ ఎం కళ్యాణి, న్యాయవాదులు రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్‌ను సన్మానించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు



**సదాశివపేట ఆగస్టు 29 తెలుగు వెలుగు ప్రతినిధి:** సదాశివపేట మున్సిపాలిటీకి నూతనంగా వచ్చిన కమిషనర్ శివాజీని మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరుమర్యాదపూర్వకంగా కలిసి శాలువా వేసి పూలమాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంతోష్, వాజిద్, లాజర్,నితిన్, దిలీప్ నరేష్ నవీన్ రాహుల్ సుమన్, నందు, శశి, యూసఫ్, శీను, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితుడికి ఎమ్మెల్సీ మల్లన్న ఆర్థిక సహాయం

**యాదాద్రి ఆగస్టు 29:** ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై, ఆసుపత్రిలో చికిత్స అనంతరం డిశ్చార్జ్ అయిన కవి,రచయిత పాపని నాగరాజుకి వైద్య ఖర్చుల నిమిత్తం లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అందజేశారు.ఈ సహాయాన్ని తెలంగాణ బీసీ పొలిటికల్ జె.ఏ.సి తరఫున అందజేశారు. బాధితుడిని పరామర్శించిన మల్లన్న,ధైర్యం చెబుతూ భవిష్యత్తులోనూ అన్ని విధాలుగా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.తెలంగాణ బిసి పొలిటికల్ జె.ఏ సి కోఆర్డినేషన్ కమిటి చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్ ,బిసి పొలిటికల్ జె.ఏ.సి సమన్వయకర్తలు వట్టె జానయ్య, యాదయ్య , బందారపు నర్సయ్య గౌడ్, పాల్గొన్నారు .

## నిమజ్జన కార్యక్రమానికి మౌలిక సదుపాయాలను పర్యవేక్షించిన రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్. గిరిధర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా సిద్దం.ఉజ్వల్ రెడ్డి





**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి ఆగస్టు 29:** మండలం/టౌన్ గణేష్ నిమజ్జనోత్సవంకి ప్రధాన రహదారులు మరియు జహీరాబాద్ మండల కోత్తూరు నారింజ ప్రాజెక్ట్ సమీపంలో విద్యుత్ దీపాలకు సంభందించి అన్ని శాఖల అధికారులకు వెంటనే పనులు పూర్తి చెయ్యాలని తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి ఆదేశించారు.ఈ సందర్భంగా శుక్రవారం అల్గోల్ ప్రధాన రహదారి నుండి కోత్తూర్ వరకు ప్రధాన రహదారులను మరియు నారింజ ప్రాజెక్టును పర్యవేక్షించారు.అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చెయ్యాలని ఆదేశించారు,నిమజ్జనోత్సవం లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా,ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణం నిమజ్జనోత్సవం జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్. గిరిధర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్,మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి,మాజీ కౌన్సిలర్లు రాజశేఖర్,డిసిసి ఉపాధ్యక్షుడు ముల్తాని,సీనియర్ నాయకుడు శుక్లవర్ధన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,కోత్తూర్ గ్రామ మాజీ సర్పంచ్ జగన్మోహన్,హర్షవర్ధన్ రెడ్డి,అశ్విన్ పాటిల్,జగదీశ్వర్ రెడ్డి,బాణోత్ రాజు నాయక్,జగదీశ్ గుప్తా మరియు సర్వజనిక్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సంగప్ప ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి రంగా అరుణ్,ప్రజాప్రతినిధులు,ఆయా శాఖల అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## సాయి గణేష్ షాపింగ్ మాల్‌ను ప్రారంభించిన ఎంపీ రఘునందన్ రావు





**సదాశివపేట ఆగస్టు 29 తెలుగు వెలుగు ప్రతినిధి:** సదాశివపేటలో మెదక్ జిల్లాలోనే అతిపెద్ద సాయి గణేష్ షాపింగ్ మాల్ ను ఎంపీ రఘునందన్ రావు చేతులమీదుగాప్రారంభించడం జరిగింది. రఘునందన్ రావుమాట్లాడుతూసాయిగణేష్ షాపింగ్ మాల్ ను ఏర్పాటు చేసిన రేవులపల్లి మల్లికార్జున్ ను అభినందించడం జరిగింది. షో రూమ్ ద్వారా మరికొందరికి ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. అనంతరం ఎంపీ రఘునాధ్రావును రావులపల్లి మల్లికార్జున్, జీర్లపల్లి వెంకన్న శాలువా వేసి పూలమాలతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జీర్లపల్లి సంజయ్ గుప్తా, జిర్లపల్లి అజయ్ గుప్తా, బిజెపి నాయకులు రాజేశ్వర రావు దేశ్పాండే, మాణిక్ రావు, కోవూరి సంగమేశ్వర్, తోట చంద్రశేఖర్, శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర- జిల్లా కలెక్టర్.పి ప్రావిణ్య

- విద్యార్థులు దారి తప్పకుండా క్రమశిక్షణతో ఉండేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులది
- చౌటకూర్ బస్తీ దావఖాన , ఆకస్మిక తనిఖీ
- భావిసమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ పి . ప్రావిణ్య .








**సంగారెడ్డి జిల్లా ఆగస్టు 29 తెలుగు వెలుగు ప్రతినిధి:** మండల కేంద్రమైన చౌటకూర్ లో కలెక్టర్ ఆకస్మిక పర్యటన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ చోటాకూర్ లోని బస్తీ దావఖాన,అంగన్వాడి కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. మండల కేంద్రమైన చోటాకూర్ లోని బస్తీ దవాఖాన ద్వారా రోగులకు అందుతున్న సేవలను పరిశీలించారు. ఆసుపత్రిలో మందుల లభ్యత, జ్వర చికిత్స రికార్డులను ఈ సందర్భంగా కలెక్టర్ పరిశీలించారు. దావఖాన ద్వారా రోగులకు మెరుగైన వైద్య చికిత్స లందించాలని , సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా గ్రామ పంచాయతీల సిబ్బందితో కలిసి అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం ను కలెక్టర్ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల ఆరోగ్యం, బరువు విరువరాలను కలెక్టర్ పరిశీలించారు.అంగన్వాడీ కేంద్రం ద్వారా. గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్నారులకు అందజేస్తున్న పౌష్టికాహారం నాణ్యతను పరిశీలించారు .భోజనం చేస్తున్న చిన్నారులను చూసి కలెక్టర్ ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం చోటాకూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ పరిశీలించారు . పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాల లభ్యత, డిజిటల్ బోధన విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. బావి భారత్ నిర్మాణం తరగతి గదుల్లోనే అవుతుందన్న బాపూజీ కలలను నిజం చేయాలని సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేని కలెక్టర్ అన్నారు. ఉపాధ్యాయులు తమ విద్యార్థులలో క్రమశిక్షణను పెంపొందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలో జరుగుతున్న డిజిటల్ బోధన విధానాన్ని ఉపాధ్యాయులు విద్యార్థుల పై అమలు చేస్తున్న ముఖ గుర్తింపు హాజరు విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. విద్యా,వైద్య రంగాల్లో నాణ్యమైన సేవలు అందేలా చర్యలు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు ,పంచాయతీరాజ్ అధికారులు ,వైద్యాధికారులు , ఉపాధ్యాయులు,శిశు సంక్షేమాధికారులు ,తదితరులు పాల్గొన్నారు .

## ఆధ్యాత్మిక శోభలో గణేష్ మంటపాలు







**జహీరాబాద్, తెలుగు వెలుగు ప్రతినిధి, ఆగస్టు 29:** వినాయక ఉత్సవాలను పురస్కరించుకొని జహీరాబాద్ పట్టణంలో నెలకొల్పిన గణేష్ మంటపాలు ఆధ్యాత్మిక శోభను సంతరించు కొంటున్నాయి. పట్టణంలో వందకు పైగా వెలసిన గణేష్ మంటపాలలో పాశ్చత్య సంస్కృతిని పక్కనబెట్టి భజనలు, సంగీత భరిత కార్యక్రమాలు, భరత నాట్యాలు, కోలాటం, ప్రవచనాలు, దైవ భక్తి గీతాలు లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండడంతో జహీరాబాద్ ప్రాంతమంతా పండగ వాతావరణం నెలకొంది. ప్రధానంగా జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ప్రతి ఆదివారం, విశేష పర్వదినాలలో హరినామ సంకీర్తన చేపడుతూ పెడదారి పడుతున్న యువతను సన్మార్గంలో నడిపించేందుకు విశేష కృషి సలిపింది. మూడు సంవత్సరాల క్రితం కేవలం కొద్ది మంది భక్తులతో హరేకృష్ణ మూమెంట్ ను ఏర్పాటు చేసి ప్రతి ఆదివారం నగర సంకీర్తన నిర్వహిస్తూ అనతికాలంలోనే దాదాపు వేయి మందికి పైగా భక్తులను తయారు చేసింది. ఈ క్రమంలోనే ప్రతి ఆధ్యాత్మిక కార్యక్రమానికి హరేకృష్ణ మూమెంట్ బృందాన్ని ఆహ్వానిస్తున్నారు. గణేష్ మంటపాల నిర్వాహకులు సైతం పోటీ పడి మరీ హరేకృష్ణ బృందం సభ్యుల ద్వారా కీర్తనలు జరుపుతూ ఆనందాన్ని పంచుతున్నారు. తొమ్మిది రోజుల పాటు జరిగే వినాయక ఉత్సవాలు హైందవ జాతిని మేలుకొలిపే విధంగా కార్యక్రమాలు నిర్వహించడం ముదావహం.

## ఈశ్వర మార్కండేయ పాలక మండల చైర్మన్‌గా వెంకన్న ప్రమాణ స్వీకారోత్సవం

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిజిఐఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి



**సదాశివపేట ఆగస్టు 29 తెలుగు వెలుగు ప్రతినిధి:** పట్టణంలోని ఈశ్వర మార్కండేయ మందిర పాలక మండల చైర్మన్ గా వెంకన్న ప్రమాణ స్వీకారోత్సవం చేశారు. ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పాలకమండలి కార్యకలాపాల ద్వారా దేవాలయ అభివృద్ధి, భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయాలని తెలిపారు. కొత్త చైర్మన్ వెంకన్నకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన వెంకన్న మాట్లాడుతూ భక్తుల సహకారంతో దేవాలయాన్ని అభివృద్ధి చేసి, పారదర్శకతతో పాలన నడిపేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ రామ్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు సిద్దన్న, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, దేవదాయ శాఖ ఈవో రామారావు, నాయకులు పులిమామిడి రాజు, శేఖర్,చిరు, పిల్లోడి విశ్వనాథం , బిట్ల ప్రేమ్, పట్లూరి నాగరాజుగౌడ్, శంకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మిలాద్-ఉన్-నబి ర్యాలీ అనుమతి కోసం.. షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణను కలుసుకున్న మైనార్టీ నాయకులు



ఇస్లాం మత వ్యవస్థాపకులు మహ్మద్ ప్రవక్త (సల్లల్లాహు అలయ్ వ సల్లం) జయంతిని పురస్కరించుకుని సెప్టెంబర్ 5న షాద్ నగర్ పట్టణంలో మైనార్టీల ర్యాలీ కోసం పోలీసు శాఖను మైనార్టీ నాయకులు అనుమతి కోరారు. శుక్రవారం స్థానిక ఏసిపి ఎస్ లక్ష్మీనారాయణను కార్యాలయంలో ఆయనను కలుసుకున్న మైనారిటీ నాయకులు అబ్దుల్ రబ్బామి, జమ్రుద్ ఖాన్, సయ్యద్ మసూద్ అలీ, బహదూర్ భాయ్, సయ్యద్ షబ్బీర్ అలీ, మహమ్మద్ షబ్బీర్ అలీ, అద్నన్, రవుఫ్, హాఫెస్ సయ్యద్ అజార్, హాఫెస్ షోయబ్, అజ్మత్ తదితరులు కలుసుకొని మిలాద్-ఉన్-నబి ర్యాలీ అనుమతికి సంబంధించి వినతి పత్రం అందజేశారు. మిలాద్ ఉన్ నబీ సందర్భంగా శాంతిభద్రతలు తదితర అంశాల పట్ల ఏసిపి లక్ష్మీనారాయణ వారితో మాట్లాడారు. శాంతియుతంగా కార్యక్రమాలు జరుపుకోవాలని అన్ని వర్గాలు కలిసి ఆదర్శంగా ఉండాలని పేర్కొన్నారు..

## గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, ప్రతి ఓటు విలువైనదని పేర్కొంటూ , ఓటరు జాబితాలు సక్రమంగా సిద్ధం కావడం అత్యంత ముఖ్యమని తెలిపారు.జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య

**సంగారెడ్డి జిల్లా ఆగస్టు 29 తెలుగు వెలుగు ప్రతినిధి:** సంగారెడ్డిజిల్లాలోనిర్వహించబోయే గ్రామ పంచాయతీల రెండవ విడత సాధారణ ఎన్నికలకు సంబంధించి జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య , అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్, జిల్లా పంచాయతీ అధికారి సాయి బాబా తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు .ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ – గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, ప్రతి ఓటు విలువైనదని పేర్కొంటూ , ఓటరు జాబితాలు సక్రమంగా సిద్ధం కావడం అత్యంత ముఖ్యమని తెలిపారు. ఓటరు జాబితాలపై వచ్చిన ప్రతి అభ్యంతరాన్ని నిష్పాక్షికంగా పరిశీలించి, తక్షణమే పరిష్కరించుటకు చర్యలు తీసుకొనబడతాయని పేర్కొన్నారు . గ్రామ పంచాయతీల రెండవ విడత ఎన్నికలు విజయవంతంగా, శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించుటకు జిల్లా యంత్రాగం అన్ని ఏర్పాట్లు చేస్తున్నదని తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా, శాంతియుతంగా జరిగే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకరించాలని అన్నారు .ముఖ్యంగా Polling Stations ,Draft List Publication%, ný²¹> Gram Panchayats Draft Photo Electoral Rolls , Ward-wise lectoral Lists అంశాలపై సమగ్రంగా చర్చించారు . ఒక కుటుంబంలోని అన్ని ఓట్లు ఒకే వార్డులో పొందుపరచే విధముగా సూచనలు జారీ చేశారు . ప్రచురితమైన ఓటరు జాబితాలలో ఎటువంటి లోపాలు, పొరపాట్లు, అభ్యంతరాలు ఉన్నచో సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు తేది 28.08.2025 నుండి 30.08.2025 వరకు తెలియజేయవలసినదిగా రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు.మండల స్థాయిలో సమస్య పరిష్కారం కానిచో జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం, సంగారెడ్డి గారికి అప్పీలు చేయవచ్చును.ఆ అప్పీలు 31.08.2025 న విచారణకు తీసుకొని తుది నిర్ణయం ప్రకటించబడిందని తెలిపారు సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పాషా. బి.ఆర్.ఎస్.తారా సింగ్.బిజెపి. మాణిక్ రావు . సిపిఎం. అడివయ్యా.సిపిఐ. కృష్ణ. ఎంఐఎం. యాకూబ్ అలీ . టిడిపి. బదయ్య. బీఎస్పీ. దేవిడ్ పాల్గొన్నారు.

## బీసీల 42% రిజర్వేషన్ అమలుకై ప్రతి జిల్లాలో సత్యాగ్రహ దీక్ష చేపట్టడానికి సంసిద్ధంగా ఉండాలి

- న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్.



**హైదరాబాద్ ఆగస్టు 29 తెలుగు వెలుగు ప్రతినిధి:** జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్యని ఘనంగా శాలువాతో సన్మానించిన న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ చట్టసభల్లో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు కావాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్యసత్యాగ్రహ దీక్ష చేపట్టడం చరిత్ర గుర్తించదగ్గ అంశమని తెలియజేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు చట్టసభల్లో 42 శాతం రిజర్వేషన్ కేటాయించడంలో నిర్లక్ష్యం వహిస్తే రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ బిడ్డలు, బీసీ సంఘాల నాయకులు, సుమారు 144 కుల సంఘాల బిసి నాయకులు,రాజకీయ నేతలు, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో సత్యాగ్రహ దీక్ష చేపట్టడానికి సంసిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన పర్వతాలు, జంగయ్య శుభాకాంక్షలు

### షాద్ నగర్ నియోజకవర్గ సీపీఐ ఏఐఎస్ఎఫ్ నాయకుల సమక్షంలో సన్మానం



భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలలో షాద్నగర్ నియోజకవర్గం చెందిన నాయకులు కామ్రేడ్ పానుగంటి పర్వతాలు 3వ సారి రాష్ట్ర సమితి సభ్యునిగా ఎన్నికయ్యారు. మొదటి సారిగా ఈ నియోజక వర్గానికి చెందిన కామ్రేడ్ బుద్ధుల జంగయ్య రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికైన సందర్భంగా వారికి శుక్రవారం షాద్ నగర్ పట్టణంలో ఘనంగా శాలువాలతో సన్మానం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజక వర్గ నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం శ్రీను మండల కార్యదర్శిలు ఎండి వెంకటేష్ గడ్డం జంగయ్య శకీల్ నర్సింలు ఎం గోవింద నాయక్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం పవన్ తదితరులు కామ్రేడ్ పర్వతాలు, కామ్రేడ్ బుద్దుల జంగయ్యలకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కన్వీనర్ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పనుగంటి పర్వతాలు గారు మాట్లాడుతూ అఖిల భారత మాజీ ప్రధాన కార్యదర్శి మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం యావత్ కమ్యూనిస్టు ఉద్యమానికి ప్రజలకు తీవ్రమైన నష్టం కలిగించే బాధాకరమైన విషయం అని ఆయన సంస్మరణ సభ ఆగస్టు 30న రవీంద్రభారతిలో జరుగుతున్నందున ఈ నియోజకవర్గంలో ఉంటే పెద్ద ఎత్తున కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు



## పరిసరాల పరిశుభ్రతతో వ్యాధుల నివారణ: డిప్యూటీ ఎంపీడీవో ఎంఎస్ఎన్ రెడ్డి



**తెలుగు – వెలుగు, తూగో.జిల్లా బ్యూరో (అనపర్తి):** పెదపూడి మండలం పుట్టకొండ లో పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి తడి పొడి చెత్త పై మహిళలకు ఐ ఈ సి ఆక్టివిటీ నిర్వహించారు. డిప్యూటీ ఎంపీడీవో ఎంఎస్ఎన్ రెడ్డి, కార్యదర్శి వెంకటేశు, ఎంపీటీసీ దెయ్యాల నారాయణరావు ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా సాధారణంగా ఉండే అరటి ఆకులు,ఇతర పూజా సామాగ్రి (పత్తెర్లు) ప్రత్యేకించి సేకరించి తడి చెత్తగా ఎస్టాబ్లి పీసీ షెడ్ కు తరలించారు. పరిసరాలు శుభ్రంగా ఉంచాలని దీంతో సీజనల్ వ్యాధులు రాకుండా ఉంటాయని డ్రైన్ లో చెత్త వేయకుండా పారిశుద్ధ్య సిబ్బందికి అప్పగిస్తే దోమలు నశిస్తాయని ముఖ్యంగా మహిళలకు అధికారులు సూచించారు.

## అవకతవకలపై ఫీల్డ్ అసిస్టెంట్స్‌ను ప్రశ్నించిన ఎమ్మెల్యే "నల్లమిల్లి"




**తెలుగు – వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** పెదపూడి లో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక సభలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి శుక్రవారం పాల్గొని గత ఏడాది జరిగిన ఉపాధి హామీ పథకంలో అవకతవకలపై ఫీల్డ్ అసిస్టెంట్స్ ను ప్రశ్నించి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు పారదర్శకంగా ప్రజలకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం ఆహారం, పనులు లేక ఇబ్బంది పడుతున్న వారందరికీ పని కల్పించాలని ఉద్దేశంతో ఈ పథకం ప్రవేశ పెట్టడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి తెలిపారు. ఎక్కడ ఏ విధంగా అవినీతికి ఆస్కారం లేకుండా డెల్టా ఆధునికరించుకోవలసిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో పలు అధికారులు, ఎన్డీఏ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## రిషిత డెంటల్ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న షాద్ నగర్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు..



షాద్ నగర్ పట్టణంలోని ఏబి కాంప్లెక్స్‌లో సద్గుణ–శివకృష్ణ దంపతుల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన డెంటల్ హాస్పిటల్ ఈరోజు ఘనంగా ప్రారంభమైంది.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో షాద్ నగర్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు BRK న్యూస్ మచ్చేందర్ గౌడ్, 9 ఆంజనేయులు, 6 రాజేష్,దృశ్యం టీవీ నరేందర్,జీ తెలుగు ఖాజా పాషా (లడ్డు) తదితరులు పాల్గొన్నారు. మరియు అందే రాఘవేందర్ లింగారెడ్డిగూడ పరమేష్ ముదిరాజ్ పాల్గొన్నారు..ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు మాట్లాడుతూ"ప్రజలకు ఆధునిక దంత వైద్య సేవలు అందించేందుకు సద్గుణ%–%శివకృష్ణ దంపతులు ఏర్పాటు చేసిన ఈ రిషిత డెంటల్ హాస్పిటల్ పట్టణానికి ఎంతో ఉపయోగకరం. గ్రామీణ ప్రాంత ప్రజలు హైదరాబాద్ లేదా ఇతర పట్టణాలకు వెళ్లకుండా, స్థానికంగా నాణ్యమైన చికిత్స పొందే వీలుంటుంది. ఈ హాస్పిటల్ ప్రజలకు ఆశీర్వాదంగా నిలుస్తుంది" అని అభిప్రాయపడ్డారు.అంతేకాకుండా, డెంటల్ వైద్య రంగంలో మరింత విస్తృత సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ నిర్వాహకులను అభినందించారు.

## శ్రీ బి,ఏ,ఎం డిగ్రీ కళాశాలలో ఘనంగా 3వ రోజు వినాయకుని పూజ

### పాల్గొన్న చంద్రశేఖర్ హాస్పిటల్ డైరెక్టర్ కార్తీక్ చంద్ర మరియు అనూష దంపతులు

స్థానిక పట్టణంలోని శ్రీ బి,ఏ,ఎం డిగ్రీ కళాశాలలో ఘనంగా 3వ రోజు వినాయకుని పూజ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ చంద్రశేఖర్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ కార్తీక్ చంద్ర మరియు అనూష దంపతులు హాజరై పూజ కార్యక్రమన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగా డాక్టర్ కార్తీక్ చంద్ర మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు ఆధ్యాత్మిక చింతనను కూడా కలిగి ఉండాలని,విద్యార్థి జీవితంలో లక్ష్యాలను పెట్టుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ బి,ఏ,ఎం డిగ్రీ కళాశాల అధ్యాపకబృందం ఎలుకుర్తి నాగరాజు,ప్రోగ్రామ్ ఆఫీసర్ నీరటి మచ్చేందర్, నరసింహులు,విజయ్ కుమార్, మల్లికార్జున్,శ్రీకాంత్,మనివర్ధన్ రెడ్డి,శినయ్య,గోపాల్,శ్రీనివాస్, నరసింహ చారి,రమేష్ గౌడ్,కోటి రెడ్డి,పిట్టల రాజు, అమృతావలి, రాజు,సంగీత,దివ్య, మరియు విద్యార్థులు పాల్గొన్నారు..



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** నియోజకవర్గ కేంద్రం అనపర్తి రజక కమ్యూనిటీ హాల్లో పదకొండు మంది పేషెంట్లకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అందజేశారు.శుక్రవారం రూ.10 లక్షల 81 వేలు విలువ కలిగిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఎమ్మెల్యే నల్లమిల్లి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## సోమవంశీ ఆర్యక్షత్రియ సమాజ్ గణేష్ పూజను సమాజ సభ్యులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు



**సదాశివపేట ఆగస్టు 29 తెలుగు వెలుగు ప్రతినిధి** సుభాష్ రోడ్డులో సదాశివపేట ఎస్ఏకే సమాజ్ గణేష్ పూజను సమాజ సభ్యులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భగవాన్, యూత్ ప్రెసిడెంట్ విశాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ పవన్, సభ్యులు బరాడి నాగరాజ్ చింటూ, రాహుల్, అభిషేక్, సంతోష్, సచిన్, నిఖిల్, రాహుల్ పాల్గొన్నారు.

## భారీ వర్షం తాకిడికి పంట నష్టం అంచనా



**తెలుగు వెలుగు ప్రతినిధి(ఏర్గట్లఆ మండలం)** రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి ఎగువ ప్రాంతంలో నుండి పెద్దవాగూలో ప్రవహించిన వరద నీటి తాకిడికి పెద్దవాగు గోదావరి శివారులోని తోర్తి,బట్ట పూర్, తడపాకల్, దోంచంద, గుమ్మిర్యాల్ గ్రామాల్లో రైతులకు చెందిన 660 ఎకరాల్లో సోయభిన్, వరి, పసుపు, మొక్కజొన్న పంటలు నష్టం జరిగినట్లు ప్రథమ అంచనా వేసినట్లు మండల వ్యవసాయ అధికారి వైష్ణవ్ తెలిపారు.అయన వెంట ఏ ఈ వో సాయి సచిన్, రైతులు, తదితరులు, ఉన్నారు.

## ఘన సన్మానం



**తెలుగు వెలుగు ప్రతినిధి(ఏర్గట్ల మండలం)**...జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా తడపాకల్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో విశేషంగా క్రీడాదినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ శ్రీ ఆనంద్ గారిని సన్మానించారు. విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంలో, క్రమశిక్షణను అలవర్చడంలో, అలాగే పాఠశాల క్రీడా రంగంలో విశేష ఫలితాలు సాధించడంలో ఆయన చేస్తున్న సేవలను గుర్తిస్తూ పాఠశాల సిబ్బంది, విద్యార్థులు కలిసి ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు సుధాకర్, రాములు, నవీన్, గంగాధర్ భూపతి ,స్వప్న ,విజయ పాల్గొన్నారు

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రత్యక్షంగా ప్రజల పక్షం
శనివారం, 30 ఆగస్టు 2025



# అన్ని రంగాలలో ఆడపిల్లలను ప్రోత్సహించాలి

- విద్యార్థులు తమకు ఇష్టమైన కోర్సులనే ఎంచుకోవాలి- పార్లమెంట్ సభ్యులు రఘునందన్‌రావు
- ప్రతి విద్యార్థి జీవితంలో క్రీడలు ఒక భాగం కావాలి - జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య
- ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం













**సంగారెడ్డి జిల్లా ఆగస్టు 29 తెలుగు వెలుగు ప్రతినిధి:** సంగారెడ్డి అంబేద్కర్ గ్రౌండ్‌లో శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని జిల్లా క్రీడాభిమానులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుకలకు మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్‌రావు, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ క్రీడా దినోత్సవాన్ని జెండా ఊపి, హాకీ పోటీలను ప్రారంభించారు.జాతీయ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ క్రీడా వేడుకలకు మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ముఖ్య అతిథిగా హాజరై హాకీ క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భముగా పార్లమెంట్ సభ్యులు రఘునందన్‌రావు మాట్లాడుతూ- అన్ని రంగాలలో ఆడపిల్లలను ప్రోత్సహించాలి. విద్యార్థులకు పుస్తకాలతో పాటు క్రీడలు కూడా సమానంగా అవసరం అని పేర్కొన్నారు. తల్లిదండ్రుల ఆలోచన విధానంలో మార్పు రావాలని, విద్యార్థులు తమకు ఇష్టమైన కోర్సులు, రంగాలు ఎంచుకునే స్వేచ్ఛ కల్పించాలని సూచించారు. సౌండ్ మైండ్,ఇన్ సౌండ్ బాడీ అని ప్రాచీన తత్వవేత్తలు చెప్పిన వాక్యం ప్రాముఖ్యతను వివరించారు. ఉపాధ్యాయులు విద్యార్థులను వారి ప్రతిభ ప్రకారం సరైన రంగాలలో రాణించేలా దారి చూపాలని పిలుపునిచ్చారు. అలాగే ఆయన నికిత్ జారిన్, పూర్ణ వంటి విజయవంతమైన క్రీడాకారులను ప్రస్తావిస్తూ, వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. పెద్ద హోదాలో ఉన్న చాలా మంది ప్రభుత్వ పాఠశాలల నుండే చదివారనిగుర్తుచేశారు.గౌరవ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి సూచనల మేరకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అత్యుత్తమ క్రీడాకారులను తీర్చిదిద్దడానికి కృషి చేస్తోంది అని వివరించారు.ఈ సందర్భంగా ఆయన ఫుట్‌బాల్, వాలీబాల్, క్రికెట్, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ వంటి ఐదు క్రీడలను జిల్లాలో మరింత అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 21వ తేదీ నుండి టీంల రిజిస్ట్రేషన్ ప్రారంభం కానుందని తెలిపారు. రాబోయే డిసెంబర్ 25వ తేదీ (అటల్ బిహారీ వాజ్పేయి జయంతి) నాటికి జాతీయ స్థాయి క్రీడల ఎంపిక ప్రక్రియ పూర్తవుతుందని వివరించారు.జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ- నేషనల్ స్పోర్ట్స్ డే ఉద్దేశం ప్రతి విద్యార్థి జీవితంలో క్రీడలను ఒక భాగంగా చేసుకోవాలని అన్నారు . క్రమశిక్షణ, మానసిక ఎదుగుదల, స్పోర్ట్స్ స్పిరిట్ అభివృద్ధికి, క్రీడలు బలమైన పునాది వేస్తాయని వివరించారు.క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. సానుకూల దృక్పథం విద్యా విజయానికి మూలాధారమని వివరించారు. అభ్యాసం, ఉద్యోగం, క్రీడలు అన్ని రంగాల్లో ఆడపిల్లలు సమాన అవకాశాలు పొందాలి అని పిలుపునిచ్చారు. కేల్ ఇండియా కార్యక్రమం లో భాగంగా సంగారెడ్డి స్టేడియం అభివృద్ధికి ఎంపీ సహకారంతో దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాలల్లో పీఈటీలు, హెచ్‌ఎంలు సమన్వయంతో క్రీడా సామగ్రిని సద్వినియోగం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) చంద్రశేఖర్ ,జిల్లా యువజన, క్రీడాశాఖ అధికారి ఖాసీం భేగ్ , ఒలింపిక్స్ అసోసియేషన్ సెక్రటరీ - చంద్రశేఖర్,బాక్సింగ్ అసిస్టెంట్- హనుమంత్ గౌడ్, వాలీబాల్ అసిస్టెంట్-కృష్ణ, మచ్చేందర్, ఖో-ఖో-హరికృష్ణ, హాకీ -రాహుల్, సాయి కుమార్, టేక్వాండో-వాసు, కరాటే-వాసు, టీజీ పేట-సుభాష్, పేట టీఎస్- గౌసుద్దీన్, రగ్బీ-కిష్టయ్య, ఉపాధ్యాయులు, పి ఈ టి లు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

## తడ్పాకల్ గోదావరి నదిను పరిశీలించిన సబ్ కలెక్టర్



**తెలుగు వెలుగు ప్రతినిధి(ఏర్గట్ల, మండలం)**ఎగువ ప్రాంతం నుండి పెద్ద వాగు గుండా ప్రవహిస్తున్న వరద నీళ్లు, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తివేయడంతో తాడపాకల్ గోదావరి నదిలో ఉధృతంగా ప్రవహిస్తున్న వరద నీటి ప్రవహంను జిల్లా సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాలవ్య శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిండుగా ప్రవహిస్తున్న గోదావరి నది, పెద్దవాగు వైపు ఎవరిని కూడా వీళ్ళని యొద్దని ప్రతిక్షణం అలర్టుగా ఉండాలని అధికారులకు సూచించారు. తహసిల్దార్ మల్లయ్య, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపిఓ శివచరణ్,పంచాయతీ కార్యదర్శి తదితరులు,ఆయన వెంట ఉన్నారు.

## ఓటరు జాబితాలో తప్పులు ఉంటే ఈ రోజే తెలపాలి



**తెలుగు వెలుగు ప్రతినిధి(ఏర్గట్ల, మండలం)** ఈ నేల 28/08/2025నా ఏర్గట్ల మండలంలోని ఎనిమిదిగ్రామ పంచాయతీల్లో వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో, ఎంపీడివో కార్యాలయంలో ప్రదర్శించిన్నట్లు ఎంపీవో శివచరణ్ శుక్రవారం తెలిపారు. ప్రదర్శన లో ఉన్నా ఓటరు జాబితాలో ఏమైనా అభ్యంతరాలుంటే నేడు దరఖాస్తు చేసుకోవాలని ఈ నేల 31/08/2025 నాటికి పరిష్కారించ బడుతుందని, తుది జాబితాను సెప్టెంబర్ 02నా విడుదల చేయనున్నాట్లు అయన తెలిపారు.

---

# క్రీడలతోనే మానసిక ఉల్లాసం సాధ్యం

- షాద్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్. కమల
- ప్రముఖ చదరంగం క్రీడాకారుడు వానరసి జగన్ హాజరు







రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హాకీ దిగ్గజం ధ్యాన్‌చంద్ జన్మదినోత్సవం సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం శుక్రవారం అత్యంత ఉత్సాహంగా నిర్వహించబడింది. కళాశాల ప్రిన్సిపల్ యల్. కమలా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థులకు క్రీడా స్ఫూర్తిని అందించింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల పూర్వ విద్యార్థి, ప్రముఖ చదరంగం క్రీడాకారుడు వానరసి జగన్ హాజరయ్యారు. క్రీడా అధ్యాపకురాలు నదిరా నేతృత్వంలో విద్యార్థుల కోసం చెస్, క్యారమ్స్, వాలీబాల్, కో,కో, కబడ్డీ, క్రికెట్, అథ్లెటిక్స్ వంటి వివిధ క్రీడల్లో పోటీలు అద్భుతంగా తమ ప్రతిభ చాటారు. అనంతరం విజేతలకు విద్యార్థులకు ప్రోత్సాహం అందించేందుకు ప్రిన్సిపల్ కమలా, వైస్ ప్రిన్సిపల్‌శ్రీనివాస్, క్రీడాకారుడు జగన్ సంయుక్తంగా బహుమతులు అందజేశారు. చదరంగం కోచ్ జగన్ మాట్లాడుతూ...చదరంగం కేవలం ఆట కాదు, అది మానసిక సామర్థ్యాన్ని పెంపొందించే 'మేధో వ్యాయామం'. ప్రతి కదలికలో ముందుచూపు, సహనం, వ్యూహాత్మక ఆలోచన అవసరం. ఈ క్రీడ జీవితంలో సవాళ్లను ఎదుర్కొనేందుకు అవసరమైన క్రమశిక్షణ, ఏకాగ్రత, నిర్ణయాత్మక సామర్థ్యాన్ని అందిస్తుంది" అని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి, కళాశాలకు కీర్తిని తీసుకురావాలని జగన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని, ఉత్సాహాన్ని రగిలించింది.ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు డాక్టర్ శాంతి, జ్యోతి, దేవయ్య, యాదయ్య, జయ, అరుణ, సుష్మ, చామంతి, కృష్ణవేణి, కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు..

# మీకోసమే నేనొచ్చాను..!

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**స్థానిక సమరంలో విజయం సాధిద్దాం**

**విభేదాలు పక్కన పెట్టి విజయానికి కృషి చేద్దాం**

**కేశంపేట మండల కార్యకర్తలకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపు**



నా గెలుపు కోసం అహర్నిశలు కృషి చేశారు.. నన్ను గెలిపించేందుకు కంకణం కట్టుకొని రాత్రింబవళ్లు పోరాడారు.. నేను గెలిచా.. ఇప్పుడు మిమ్మల్ని గెలిపించే బాధ్యత తీసుకుంటా.. ఏవైనా విభేదాలు ఉంటే వాటిని పక్కన పెట్టి విజయానికై కృషి చేద్దాం రండి.. అంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ కేశంపేట మండల కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం కేశంపేట మండల కేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వరప్ప ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ..రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపే అభ్యర్థులు విజయం సాధించే దిశగా ప్రణాళికను రూపొందిస్తామని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తన గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన కార్యకర్తలకు నాయకులకు తాను ఎల్లవేళలా రుణపడి ఉంటానని చెప్పారు. నన్ను ఈ స్థాయికి తీసుకువచ్చిన కార్యకర్తల కోసం తాను కూడా రాత్రింబవళ్లు గెలుపు కోసం కృషి చేసి మిమ్మల్ని గెలిపించే బాధ్యత తీసుకుంటానని ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు. విడిపోతే చెడిపోతామని రాజకీయాలు ఎవరికి శాశ్వతం కావని అందరి మధ్య ఉండే స్నేహభావం ఆప్యాయత అభిమానం ఎంతో గొప్పగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీలో ఎంతో ఐక్యత ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో లేనిపోని రాజకీయాలకు బలి కావద్దని పార్టీ సూచించిన వ్యక్తులను శక్తులుగా మలిచి గెలిపించుకునే బాధ్యత కార్యకర్తలపై ఉందని గుర్తు చేశారు. తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని పార్టీ ప్రణాళికా బద్ధంగా స్థానిక ఎన్నికల్లో ముందుకు సాగుతుందని సూచించారు. ఇలాంటి అనుమానాలు పెట్టుకోకుండా పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు నాయకులు ఐక్యతగా సమిష్టి కృషితో విజయాన్ని సొంతం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఇకపై స్థానిక సంస్థల కోసం ఎలా పనిచేయాలో కొన్ని సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీఖాన్ బాబర్, సీనియర్ నేత కృష్ణారెడ్డి, స్థానిక నాయకుడు శ్రీధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వీరేశం, మాజీ జెడ్పిటిసి తాంద్ర విశాల శ్రావణ్ రెడ్డి, కొత్తూరు మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, గిరిజన కోఆర్డినేటర్ రఘునాయక్, మండల పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు..

## అంకితభావంతో పని చేసే వారికి ప్రత్యేక గుర్తింపు

**కోట్ల విజయలక్ష్మి ఉద్యోగ విరమణ ఆత్మీయ సమ్మేళనం**

షాద్ నగర్ బాలికల ఉన్నత పాఠశాలలో తెలుగు పండితులుగా విధులు నిర్వహిస్తున్న కోట్ల విజయలక్ష్మి ఉద్యోగ విరమణ ఆత్మీయ సమ్మేళనం, సన్మాన కార్యక్రమాన్ని షాద్నగర్ జెడ్పి బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. పాఠశాల జిహెచ్ఎం పద్మ నళిని అధ్యక్షతన ఉద్యోగ విరమణ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, జిహెచ్ఎంలతో పాటు వికారాబాద్, పాలమూరు జిల్లాలో విధులు నిర్వహిస్తున్న పలువురు ఉపాధ్యాయులు విచ్చేశారు.ఈ సందర్భంగా విజయలక్ష్మి లక్ష్మారెడ్డి దంపతులను ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్యార్థులు పూలమాలలు శాలువాలతో, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. విద్యార్థుల విద్యాభివృద్ధి, భవిష్యత్తు ఉన్నత స్థానంలో నిలవడానికి శ్రీమతి విజయలక్ష్మి చేసిన కృషిని ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉపాధ్యాయులు వివరించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులకు సమాజంలో విద్యార్థుల హృదయంలో ప్రత్యేక స్థానం ఉంటుందని జెడ్పి బాలికల ఉన్నత పాఠశాల జిహెచ్ఎం శ్రీమతి పద్మ నళిని గారు అన్నారు. ఉద్యోగ విరమణ ఆత్మీయ సమ్మేళనంకు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల సభ్యుల మధ్య నిర్వహించుకోవడం ఎంతో ఆనందనియమని ఈ సందర్భంగా శ్రీమతి విజయలక్ష్మి గారు అన్నారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి ఉపాధ్యాయులకు సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు..



# ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఆర్థిక సహాయంతో నూతన టాయిలెట్ రూములకు శంకుస్థాపన

**నిడదవెల్లి పాఠశాలలో తీరనున్న విద్యార్థుల కష్టాలు**

**శంకస్థాపన చేసిన కేశంపేట మండల నాయకులు**

**సంతోషం వ్యక్తం చేసిన పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు గ్రామస్తులు**



షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలంలోని నిడదవెల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టాయిలెట్ రూములు లేవని ఆ పాఠశాల విద్యార్థులు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని కోరగా స్పందించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తన సొంత నిధులతో టాయిలెట్ రూముల నిర్మాణం చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక మండల నాయకులు మరియు పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో టాయిలెట్ రూముల నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మరియు విద్యార్థులు గ్రామస్తులు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి కృతజ్ఞత తెలిపుతు సంతోషం వ్యక్తం చేశారు తమ సమస్యల పట్ల సత్వరమే స్పందించి తగు సౌకర్యాలను ఏర్పాటు చేయడం పట్ల ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి గారికి అభినందనలు తెలియజేశారు. కేశంపేట మాజీ వైస్ ఎంపిపి సురేందర్,నిడదవెల్లి మాజీ సర్పంచులు బడుక వెంకటయ్య,జంగయ్య, పాపిరెడ్డి గూడ మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణు వర్ధన్ రెడ్డి,కాకునూర్ మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి,పోమాల్ పల్లి మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి,తొమ్మిది రేకుల మాజీ సర్పంచ్ బాలరాజ్ గౌడ్,మాజీ ఎంపిటిసి యాదయ్య,సింగిల్ విండో డైరెక్టర్ పల్లాటి కృష్ణయ్య,నాయకులు నాగిళ్ల వెంకట్, మాజీ విద్యా కమిటీ అధ్యక్షులు నాగరాజు,కొత్తపేట జగన్ రెడ్డి, యాదయ్య గౌడ్ మరియు ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి విద్యా కమిటీ చైర్మన్ అనిత గారు నిరదవేల్లి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఉమాపతి మరియు మాజీ వార్డ్ మెంబర్లు బండ నిరంజన్ పైజాన్ ఖాన్,సత్యనారాయణ శ్రీనివాస్ పద్మ జి విక్య నాయక్ రమేష్ నాయక్ చందు నాయక్ బీఆర్ఎస్ నాయకులు ఆంజనేయులు, బద్రి నాయక్ గ్రామస్థులు పాల్గొనడం జరిగింది.

# వాటర్ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





షాద్ నగర్ పట్టణంలోని శ్రీ సాయి బాలాజీ టౌన్ షిప్ లో అమృత్ స్కీం లో భాగంగా 76 లక్షల రూపాయలతో వేసే పైప్ లైన్ పనులను షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శ్రీ బాలాజీ టౌన్ షిప్ లో విద్యుత్, డ్రైనేజ్ సమస్యలను పరిష్కరించుటకు హామీ ఇచ్చారు. అదేవిధంగా అవసరమైన సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్,నేతల చెంది తిరుపతి రెడ్డి, రఘు నాయక్, శివ శంకర్ గౌడ్,కొప్పునూరి ప్రవీణ్,శ్రీకాంత్ రెడ్డి, ఖదీర్, ముబారక్ అలీ ఖాన్, మురళీమోహన్(అప్పి),జ జయప్రకాష్, మాధవులు, కరుణాకర్, రవితేజ, దిలీప్, నల్లమోని శ్రీధర్, శంకర్, కాలనీ వాసులు,మండవ మురలీధర్ రావు, రాజిరెడ్డి, శ్రీనివాస్,బాలు నాయక్, రాజు,శ్రీకాంత్, రవి, మున్సిపల్ కమిషనర్ సునీత,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరేష్, ఏఈ సాయి కిరణ్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు..

# తొమ్మిది రోజులకు మించి కుదరదంటున్న పండితులు

**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో స్పెషల్ న్యూస్ (అనపర్తి):** వినాయక చవితి ఎంతో భక్తి శ్రద్ధలతో అత్యంత, అంగరంగ వైభవంగా భక్తులు, గణపతి మండప కమీటీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నిమజ్జనం కూడా అంతకుమించి డప్పు, వాయిద్యాలు, బ్యాండ్ మేళాలు డీజేలతో ఊరేగింపుగా వెళ్లి చేయడం జరుగుతుంది. అయితే ప్రతి ఏడాది తొమ్మిది రోజులు ముగిసిన వెంటనే కాకుండా ఏ కమిటీ నిర్ణయం మేరకు ఆ రోజుల్లో అంటే 11 రోజులు లేదా అంతకు మించి ఏదోక రోజులో నిమజ్జనం చేయడం సర్వసాధారణం.అయితే ఈ ఏడాది నిమజ్జనం ఎట్టి పరిస్థితుల్లోనూ 9 వ రోజు పూర్తయిన వెంటనే చేయాలని పలువురు పురోహితులు,వేద పండితులు అంటున్నారు.కారణం సెప్టెంబర్ 7 వ తేదీ ఆదివారం రాత్రి సుమారు 9:30 గంటలకు చంద్రగ్రహణం ప్రారంభం కానుంది.కనుక ఈ ఏడాది 11 లేదా 13 రోజులకో నిమజ్జనం చేయడం వీలు కాదని కనుక గణపతి మండపాల కమిటీ సభ్యులు తొమ్మిదవ రోజే నిమజ్జనాలు పూర్తి చేయాలని చర ప్రతిష్ట చేసిన విగ్రహాలు ఉంచకూడదని పురోహితులు చెబుతున్నారు.



# తెలుగు తొలగదు.. వెలుగు ఆగదు

● **కాకతీయ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం..**

● **విద్యార్థులకు పద్యాల కంఠస్థ పోటీలు..**






తెలుగు అంటే ప్రాణం పోసే అమ్మ భాష.. తెలుగు అంటే తెలుగువారి జీవితాల్లో వెలుగు నింపే శ్వాస.. అందుకే తెలుగు ఎప్పటికీ తొలగదు.. తెలుగు వెలుగు ఎప్పటికీ ఆగదు.. అంటూ వక్తలు మాతృభాషపై ప్రశంసల వర్షం కురిపించారు. పట్టణంలోని కాకతీయ ఉన్నత పాఠశాలలో గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. తెలుగు పండితులు మందుముల నరేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ తెలుగు భాష తియ్యదనం అనంతమని, అలాంటి తేట తెలుగును కనుమరుగు కానివ్వ వద్దని అన్నారు. తెలుగు భాషకు నేటి విద్యార్థి లోకం ప్రాణం పోయాలని పిలుపునిచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంయుక్త మాట్లాడుతూ తెలుగు భాష యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. తెలుగు భాషా సాహిత్యంలోని భిన్న కోణాలు, అలరించే పద్యాలు, సందేశాత్మక కవితల గురించి, కవులు చేసిన ప్రయోగాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు నరేందర్ విద్యార్థుల చేత తెలుగు పద్యాలు కంఠస్థం చేయించి చదివి వినిపించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు రవీందర్, మమత, నరేందర్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ రైతులకు పంట నష్టం చెల్లిస్తుంది



**తెలుగు వెలుగు ప్రతినిధి(ఏర్గట్ల, మండలం)**ఏర్గట్ల మండలములో బారి వర్షాలు పడటంతో పాటు పోచంపాడ్ ప్రాజెక్ట్ నుండి నీటి విడుదల వల్ల మండల గోదావరి గంగా పరివారక ప్రాంతమైన తడుపాకల్, దోంచంద, గుమ్మిర్యాల్ గ్రామాలను పరిశీలించిన్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శివన్నోళ్ళ శివకుమార్ అన్నారు. వేసిన పంటలు వరదల వల్ల చాలా నష్టం జరిగిందని, ప్రభుత్వం ఆదేశానుసారం వరదలు తగ్గిన తర్వాత అధికారులు పంట నష్టం అంచనా వేసి నివేదికలను ప్రభుత్వానికి పంపటం జరుగుతుందని. నివేదిక ప్రకారం నష్ట పరిహారం రైతులకు అందే విధముగా ప్రభుత్వ దృష్టికి తీసుకవెళ్లి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు. గత మూడు రోజుల నుండి మండల అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు ఎలాంటి నష్టం జరగకుండా సూచనలు చేస్తూ కృషి చేసినారు, ఇంకా వర్ష సూచన ఉన్నందున నిర్లక్ష్యం చెయ్యకుండా ఇప్పటికైనా ప్రజలు జాగ్రతగా ఉండాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శివన్నోల్ల శివకుమార్ విజ్ఞప్తి చేశారు.

# నిమ్స్‌లో పేషెంట్లకు అందుతున్న వైద్య సేవలపై ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష



**హైద్రాబాద్ ఆగస్టు 29 తెలుగు వెలుగు ప్రతినిధి:** హైదరాబాద్‌లోని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కార్యాలయంలో నిమ్స్ డైరెక్టర్ బీరప్ప, ఇతర ఉన్నతాధికారులతో మంత్రి సమావేశం నిర్వహించారు. నిమ్స్‌లో ఈ ఏడాది తొలి 7 నెల్లలో (జనవరి నుంచి జులై) 5 లక్షల 44 వేల మందికి వైద్య సేవలు అందించామని బీరప్ప తెలిపారు. ఇందులో సగానికిపైగా ఆరోగ్యశ్రీ, ఈజేహెచ్ఎస్ వంటి ప్రభుత్వ పథకాల కింద ఉచితంగా చికిత్స పొందారని ఆయన తెలిపారు.మెరుగైన వైద్య సేవలు అందుతుండడంతో, నిమ్స్‌కు వచ్చే పేషెంట్ల సంఖ్య గణనీయంగా పెరిగిందని బీరప్ప వివరించారు.ఈ ఏడాది ఇప్పటికే వందకుపైగా కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీలు కూడా చేశామని ఆయన వెల్లడించారు.ఈ సందర్భంగా నిమ్స్ డైరెక్టర్, డాక్టర్లు, సిబ్బందిని మంత్రి అభినందించారు.అత్యవసర పరిస్థితుల్లో నిమ్స్‌కు వస్తున్న పేషెంట్ల విషయంలో మరింత అప్రమత్తంగావ్యవహరించాలని మంత్రి సూచించారు.వీలైనంత త్వరగా పేషెంట్లను అడ్మిట్ చేసుకుని, ట్రీట్‌మెంట్ అందించాలని సూచించారు.ఎమర్జెన్సీ వార్డులో అవసరమైన చికిత్స అందించి, సంబంధిత వార్డుకు పేషెంట్‌ను షిఫ్ట్‌చేయాలన్నారు.ప్రస్తుతం నిమ్స్ ఎమర్జెన్సీకి రోజుకు 80 నుంచి వంద మంది పేషెంట్లు వస్తున్నారని డైరెక్టర్ బీరప్ప తెలిపారు.ఇందులో సగం మందికిపైగా పేషెంట్లు ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటల్స్‌లో చికిత్స పొంది, పరిస్థితి విషమించాక చివరి నిమిషంలోనిమ్స్‌కు వస్తున్నారని బీరప్ప వెల్లడించారు.కొన్ని కార్పొరేట్ హాస్పిటల్స్ ఆపరేషన్లు చేసి, పేషెంట్లు పూర్తిగా కోలుకోకముందే వారిని డిశ్చార్జ్ చేసి, నిమ్స్, ఉస్మానియా, గాంధీ హాస్పిటల్స్‌కు పంపిస్తున్నారని బీరప్ప వివరించారు.ఇలాంటి కేసుల వల్ల ఇబ్బందులుఎదురవుతున్నాయన్నారు.ఎమర్జెన్సీకి వచ్చే పేషెంట్లలో నేరుగా నిమ్స్‌కు వచ్చే వారికి, ప్రభుత్వ హాస్పిటల్స్ నుంచి రిఫరల్‌పై వచ్చే వారికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు.ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్ నుంచి వచ్చే పేషెంట్ల విషయంలోనూ సానుభూతితో వ్యవహరించి చికిత్స అందించాలన్నారు.ఆపరేషన్ల తర్వాత, చికిత్స మధ్యలో పేషెంట్లను డిశ్చార్జ్ చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ అధికారులను మంత్రి ఆదేశించారు.గాంధీ, ఉస్మానియా, నిమ్స్, ఇతర ప్రభుత్వ హాస్పిటళ్ల ఎమర్జెన్సీ డిపార్ట్‌మెంట్ల నడుమ సమన్వయం ఉండాలని, ఒక హాస్పిటల్ ఎమర్జెన్సీ వార్డులో బెడ్లు నిండుకున్నప్పుడు పేషెంట్‌ను మరో హాస్పిటల్‌కు రిఫర్ చేసి అక్కడ అడ్మిట్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. పేషెంట్‌ను రిఫర్ చేయడానికి ముందే అవసరమైన ప్రాథమిక చికిత్స అందించి,స్టేబుల్చేయాలన్నారు ఒక హాస్పిటల్ నుంచి మరో హాస్పిటల్‌కు పంపించేటప్పుడు ఆపేషెంట్‌తోపాటు అవసరమైతే అంబులెన్స్‌లో ఒక డాక్టర్‌ను పంపించాలని మంత్రి సూచించారు. పేషెంట్ల అడ్మిషన్, రిఫరల్ విషయంలో డ్యూటీ డాక్టర్లు, ఆర్ఎంవోలు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు.సమావేశంలో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తూ, నిమ్స్ డైరెక్టర్ బీరప్ప, మెడికల్ ఎడ్యుకేషన్ అడిషనల్ డైరెక్టర్ వాణి, ఉస్మానియా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ రాజారావు డాక్టర్ వాణి తదితరులుపాల్గొన్నారు.

# డెంటల్ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్య వర్గసభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



షాద్ నగర్ పట్టణంలోని ఏబి కాంప్లెక్స్ లో డెంటల్ హాస్పిటల్ సద్గుణ, శివకృష్ణ దంపతుల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన డెంటల్ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి. విష్ణువర్ధన్ రెడ్డి సద్గుణ శివకృష్ణ దంపతులను అభినందించడం జరిగింది. షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని విష్ణువర్ధన్ రెడ్డి సూచించారు. పరమేష్, రాజు నాయక్ గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..

# బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రం శేఖర్‌కు విమానాశ్రయంలో స్వాగతం పలికిన దొడ్డి శ్రీనివాస్



బహుజన్ సమాజ్ పార్టీ అధినేత్రి మాయావతిచే తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులుగా నియమితులై లక్నో నుండి హైదరాబాద్ కు బయలుదేరిన బహుజన్ సమజ్ పార్టీ తెలంగాణ అధ్యక్షులు ఇబ్రం శేఖర్ ని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో రంగారెడ్డి జిల్లా బిఎస్పి నేత దొడ్డి శ్రీనివాస్ పులబోకేతో సత్కరించి సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇబ్రం శేఖర్ గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో బీఎస్పీ బలపడుతుందని ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న బహుజను లకు రాజ్యాధికారం దక్కే అవకాశాలు ఉన్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు, దొడ్డి శ్రీనివాస్ తో పాటు బిఎస్పి సీనియర్ నాయకులు గుండేటి నర్సింలు, జి .బాలయ్య, సొంటే శ్రీనివాస్, పి. లింగం, గాదెపాగ మోజస్, కొండేటి మహేందర్, తుప్పరి కుమార్, శివగల్లా ఆంజనేయులు, తెలంగాణ రమేష్, నీరటి రాజు, శరత్ చమార్, మర్రి జైపాల్, బైండ్ల మల్లేష్, దిద్దిల శ్రీశైలం, దోమ హరికుమార్, చిర్ర ప్రభు కుమార్, పాల్గొన్నారు..

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విరాళం.....





**మునిపల్లి ఆగస్టు 29 తెలుగు వెలుగు ప్రతినిధి:** మండలంలోని మల్లికార్జునపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కళావేదిక నిర్మాణం కోసం విజయ ఫౌండేషన్ రూ.25000విరాళం అందజేశారు.ఇ రోజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంగమేశ్వర్‌కు అందజేశారు. విజయ ఫౌండేషన్,విజయ కుమార్ రాజు గారి జ్ఞాపకార్థం వారి సతీమణి సుందర లక్ష్మి ఆదేశాల ప్రకారం ఫౌండేషన్ నిర్వాకురాలు విజయ మేడం అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ మహేష్ కురుమ.గ్రామ శాఖ అధ్యక్షులు,వెంకటేష్.మజీ ఉప సర్పంచ్ గడీల విట్టల్ రెడ్డి,మ్యాతారిబాలరాజ్.బుక్క ఫాతు.జాకిర్. కలింపాషా,మల్లేశం పాండు,టీచర్స్. అశోక్ కుమార్, రమణ,గుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శనివారం, 30 ఆగస్టు 2025


## అట్టహాసంగా ఎమ్మెల్యే మాధవి రెడ్డి జన్మదిన వేడుకలు



**కడప ఆగస్టు 29:-**కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి జన్మదిన వేడుకలు ఈరోజు అట్టహాసంగా జరిగాయి.మాజీ కోఆప్షన్ సభ్యులు వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నివాసంలో వైభవంగా నిర్వహించారు. హ్యాపీ బర్త్ డే రెడ్డెప్ప గారి మాధవి రెడ్డి మేడం అనే అక్షరాలతో రూపొందించిన 75 కేజీల భారీ కేకును కట్ చేశారు.పెద్ద సంఖ్యలో హాజరైన టిడి పి శ్రేణులు,అభిమానుల సమక్షంలో వేణుగోపాల్ రెడ్డి కేక్ ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.కార్యకర్తలు జై మాధవి రెడ్డి, జై కడప రెడ్డెమ్మ అనే నినా దాలను హెరీరెత్తించారు.ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ..కడప నగర అభివృద్ధికి అహర్నిశలు పాటు పడుతూ ప్రజల మన్ననలు కోరుకున్న ఎమ్మెల్యే మాధవి రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాల తో వర్ధిల్లాలని,భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.పార్టీ అభివృద్ధి,పటిష్టత కోసం ఎమ్మెల్యే వెంట నడుస్తామని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్నీ పదవులు అలంకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సుబ్బారెడ్డి సూర్యనారా యణ రావు,టిడిపి నాయకులు అండ్లూరి బాలకృష్ణారెడ్డి,కర్నాటి అమర్నాద్ రెడ్డి చిట్టా శివారెడ్డి లోమడ మనోజ్ కుమార్,రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

## బుచుపల్లెలో ఫ్రైడే-డ్రైడే కార్యక్రమము

● సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య



**తొండూరు ఆగస్టు 29:-**తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బుచుపల్లె గ్రామంలో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో శుక్రవారం రోజున "ఫ్రైడే - డ్రైడే" కార్యక్రమం మరియు సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమము నిర్వహించడమైనది.ఈ సందర్భంగా ప్రజలకు మలేరియా,డెంగ్యూ,చికున్‌గున్యా వంటి వ్యాధులు ఎలా వ్యాపిస్తాయి,వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు,డ్రైడే పాటించే విధానం గురించి తెలియజేస్తూ మన ఇంటి లోపల,బయట నిల్వ ఉన్న నీటిలో దోమ గ్రుడ్డు పెట్టును.దోమ గుడ్డు నుండి లార్వా,లార్వా నుండి దోమగా మారుటకు పది రోజులు సమయం పట్టును.లార్వా దోమగా మారకముందే ఏడవ రోజున నీరు నిల్వ ఉంచిన తొట్లు,బానలు,డ్రమ్ములు మొదలగు వాటి నుండి నీటిని పారబోసి వాటిని టెంకాయ పీచుతో బాగా శుభ్రపరిచి బాగా ఆరబెట్టవలెను.బాగా ఆరబెట్టిన తరువాత నీటిని నింపుకొనవలెను.అలా చేయడం వలన లార్వా దశలోనే దోమల్ని నాశనం చేయవచ్చును.ఇది ఖర్చు లేని విధానమే సులభముగా చేసుకొనవచ్చును.ఎలాంటి రసాయనాలు వాడము కాబట్టి వాతావరణ కలుషితం ఉండదు.ఊర్లో అందరూ ఒకే రోజు డ్రైడే ని పాటించడం వలన దోమ కాటు వల్ల వచ్చే వ్యాధులను సమర్థవంతంగా అరికట్టవచ్చును అని రాత్రి పూట తప్పని సరిగా దోమతెరాలు వాడాలి అని సిద్దయ్య తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు సతీష్ కుమార్, సెహనాజ్ బేగం ప్రజలు పాల్గొన్నారు.

## సాంకేతికపరమైన ఇబ్బందులు రాకుండా ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించండి

● జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు ఆగస్టు 29:-** సాంకేతికపరమైన ఇబ్బందులు రాకుండా ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా డిఈఓ ను ఆదేశించారు.శుక్రవారం మెగా డీఎస్సీ 2025 కు సంబంధించి నన్నూరు టోల్ ప్లాజా వద్ద ఉన్న శ్రీనివాస బీఎడ్ కాలేజీ లో నిర్వహిస్తున్న సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలిస్తూ వెరిఫికేషన్ గురించి అధికారులతో ఆరా తీశారు.సర్వర్ సమస్యలు లేకుండా,నిరంతర విద్యుత్ సౌకర్యంతో హై ఇంటర్నెట్ స్పీడ్ తో వెరిఫికేషన్ ప్రక్రియ నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.అభ్యర్థులకు ఎక్కడా ఇబ్బందులు ఎదురు కాకుండా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు.జాప్యం కాకుండా దృవీకరణ పత్రాల పరిశీలన వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సర్టిఫికెట్ల పరిశీలనకి సంబంధించి ఏరోజుకారోజు వ్యక్తిగత లాగిన్లలో సమాచారం అందుతుందని డీఈఓ కలెక్టర్ కి వివరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ అధికారులు అబ్రహాం,ప్రతాపరెడ్డి,కడప ప్రాంతీయ సంచాలకులు శామ్యూల్,శ్రీనివాస బీఎడ్ కాలేజి ఇంచార్జి మరియు హౌసింగ్ పిడి చిరంజీవి,డీఈఓ శామ్యూల్ పాల్,నంద్యాల డిఈఓ జనార్దన్ రెడ్డి,విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు మెగాస్టార్ చిరంజీవిని కలిసిన ఆదోని అభిమాని రాజేశ్వరి



**ఆదోని ఆగస్టు 29:-** గత వారం మెగాస్టార్ ను కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపేందుకు ఆదోని నుండి సైకిల్ పై బయలుదేరి వెళ్లిన రాజేశ్వరి తాను అనుకున్నది సాధించినందుకు రాజేశ్వరి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.ఆమె ఆదోని నుండి సైకిల్ పై వెళ్లిన హైదరాబాదులో మెగాస్టార్ చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి రాఖీ కట్టారు.ఆ మహిళ అభిమానాన్ని మెగాస్టార్ చిరంజీవి ముద్దులయ్యారు.తమ పిల్లల చదువు కోసం తాను సహకరిస్తానని మాట ఇచ్చారు.మెగాస్టార్ చిరంజీవిని చూసి ఆయన మాటలు విన్న ఆనందంతో విలపించారు.

## రైతులకు నష్టం జరక్కుండా ఉల్లి విక్రయాలు సక్రమంగా జరిగేలా మార్కెటింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలి

● జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు ఆగస్టు 29:-**రైతులకు నష్టం జరక్కుండా కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఉల్లి విక్రయాలు సక్రమంగా జరిగేలా మార్కెటింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు.శుక్రవారం ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య తో కలిసి జిల్లా కలెక్టర్ కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పర్యటించారు.ఉల్లి విక్రయాలపై రైతులతో మాట్లాడి,అనంతరం మార్కెట్ కమిటీ,మార్కెటింగ్, ఉద్యాన శాఖ అధికారులు,ట్రేడర్లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉల్లి రైతులతో మాట్లాడారు.ఉల్లి నాణ్యతను పరిశీలించారు.పంట దిగుబడి ఎంత వచ్చింది,గత సంవత్సరం ఎంత రేట్ వచ్చింది,ఈ ఏడాది ఎలా ఉంది అని రైతులతో ఆరా తీశారు.వర్షాల వల్ల పంట దెబ్బ తినిందని,రేట్ చాలా తక్కువగా ఉందని రైతులు కలెక్టర్ కు వివరించారు.ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని కలెక్టర్ రైతులకు చెప్పారు.అనంతరం మార్కెట్ కమిటీ,మార్కెటింగ్, ఉద్యాన శాఖ అధికారులు,ట్రేడర్లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మార్కెట్ యార్డ్ కు ఎంత పరిమాణంలో ఉల్లి వస్తోంది,ఎంతమంది లైసెన్స్ వ్యాపారులు ఉన్నారు,అమ్మకాల వివరాల గురించి అధికారులతో ఆరా తీశారు.రైతులకు ప్రయోజనం కలిగేలా ఉల్లి విక్రయాలు సక్రమంగా జరగాలని కలెక్టర్ మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు.లైసెన్స్ కలిగిన వ్యాపారులతో కొనుగోలు చేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు.రైతు బజార్లలో కూడా ఉల్లి కొనుగోలు చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మార్కెట్ కమిటీ సెక్రటరీని ఆదేశించారు.వ్యాపారులు నాణ్యత పేరుతో మరీ తక్కువ ధరకు కొంటే ఎలా అని కలెక్టర్ వ్యాపారులను ప్రశ్నించారు.మహారాష్ట్ర ఉల్లి చాలా ఉండటం వల్ల,వర్షాల వల్ల నాణ్యత లేకపోవడం వల్ల ఇతర రాష్ట్రాలకు ఎగుమతి కావడం లేదని వ్యాపారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు.ఉల్లి నాణ్యతను పరిశీలించామని,కొంత బాగానే ఉందని,నాణ్యత పేరుతో 4 రూపాయలకు,5 రూపాయలకు కొంటే ఎలా అని కలెక్టర్ ట్రేడర్లను ప్రశ్నించారు.ధరల విషయంలో సహేతుకంగా వ్యవహరించాలని కలెక్టర్ వ్యాపారులకు సూచించారు.రైతులు ఉల్లిని లేట్ ఖరీఫ్ లో సాగు చేసుకునేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ ఉద్యాన శాఖ అధికారిని ఆదేశించారు. కోడుమూరులో ఉల్లి విక్రయాలు జరిగేలా మార్కెట్ యార్డ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని, మార్కెటింగ్ శాఖ జేడీ రామాంజనేయులు ను ఆదేశించారు.గతంలోనే ఈ అంశంపై చర్చించి, ప్రతిపాదనలు పంపాలని సూచించమని,వెంటనే ఎస్టిమేట్స్ వేయించి పంపాలని కలెక్టర్ ఆదేశించారు.సి బెళగల్, కోడుమూరు,గూడూరు తదితర మండలాల రైతులకు దూరం తగ్గి,ఖర్చులు తగ్గుతాయని కలెక్టర్ తెలిపారు.ఆదోని మార్కెట్ యార్డ్ లో పనులు నెమ్మదిగా సాగడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ పనులు పూర్తి కాకపోవడం ఏంటని మార్కెటింగ్ ఎడిని ప్రశ్నించారు.జాప్యం లేకుండా పనులు పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో మార్కెట్ యార్డ్ కమిటీ చైర్ పర్సన్ అజ్మత్ బీ,మార్కెటింగ్ శాఖ జెడి రామాంజనేయులు,హార్టికల్చర్ ఏడి రామాంజనేయులు,మార్కెటింగ్ ఏడి నారాయణ మూర్తి,మార్కెట్ యార్డ్ సెక్రెటరీ జయలక్ష్మి,ఆర్డీవో సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ అక్షరాస్యత సాధించే లక్ష్యం దిశగా "ఉల్లాస్-అక్షర ఆంధ్ర"

● వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ఆంజనేయులు

● వేములలో వాలంటీర్ టీచర్లకు ఉల్లాస్ అక్షరఆంధ్ర శిక్షణ కార్యక్రమం



**వేముల ఆగస్టు 29:-**దేశంలో సంపూర్ణ అక్షరాస్యత సాధించే లక్ష్యం దిశగా "ఉల్లాస్ అక్షరఆంధ్ర" కార్యక్రమని వేముల మండల వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ఆంజనేయులు పేర్కొన్నారు.శుక్రవారం ఉదయం మండల కేంద్రంలోని స్థానిక స్థానిక శ్రీ శక్తి భవన్ నందు ఉల్లాస్ -అక్షర ఆంధ్ర స్థానిక శ్రీ శక్తి భవన్ నందు ఉల్లాస్ -అక్షర ఆంధ్ర కార్యక్రమం వాలంటీర్ టీచర్లకు శిక్షణ కార్యక్రమాన్ని వాలంటీర్ టీచర్లకు ఏపీఎం ఆంజనేయులు అందులో భాగంగా ఆయన మాట్లాడుతూ...కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 2030వ సంవత్సరంలోపు దేశంలో సంపూర్ణ అక్షరాస్యత సాధించే లక్ష్యం దిశగా ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమం అమలు చేస్తున్నారని వివరించారు. మండలంలోనీ గ్రామీణ ప్రాంతాలలో చదువు రాని 1450 మంది డ్వాక్రా మహిళలకు 350 మంది పురుషులకు వాలంటీర్స్ టీచర్స్ ద్వారా ఉచితంగా 100 రోజులలో 100 గంటలలో చదువు నేర్పించడమే ముఖ్య ఉద్దేశం అన్నారు.చదువు రాని వారికి నిజజీవితం లో ఉపయోగపడే విద్యను సులువుగా నేర్పించడంలో భాగంగా డిజిటల్ లిటరసీ ఫంక్షనల్ లిటరసీ ఫైనాన్షియల్ లిటరసీ లీగల్ లిటరసీ పైన టీ.సీ.యస్ వారు రూపొందించిన ఆడియో వీడియో విజువల్స్ ద్వారా,చదువు రానీ వారికోసం రూపొందించిన వాచకం ప్రాక్టీస్ చేపించడం ద్వారా చదువు నేర్పించవలసి ఉంటుందని తెలిపారు.ఒక వాలంటీర్స్ టీచర్ 10 మందికి మాత్రమే చదువు నేర్పించవలసి ఉంటుందని వాలంటీర్స్ టీచర్ గా పనిచేసే వారికీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున ప్రశంస పత్రం అందజేస్తారని,శిక్షణ పూర్తి చేసిన అబ్యాసకులకు పరీక్షలు నిర్వహిస్తారని ఉత్తీర్ణత సాదించిన వారికి సర్టిఫికెట్ అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అడల్ట్ ఎడ్యుకేషన్ కో- ఆర్డినేటర్ రామకృష్ణ,కమ్యూనిటీ కో-ఆర్డినేటర్లు జ్యోతి జైపాల్ హరికృష్ణ గంగరాజు నాగేశ్వరి,ఉపాధి హామీ మధుసూదన్ రెడ్డి గ్రామ సమాఖ్య అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు,వాలంటీర్ టీచర్లు మరియు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సును ఢీ కొట్టిన ఘటనలో లారీ డ్రైవర్‌కు నాలుగు సంవత్సరాల ఆరు నెలలు జైలు శిక్ష

**రాజంపేట మూడో అదనపు కోర్టు న్యాయమూర్తి తీర్పు వెల్లడి**

**రోడ్డు ప్రమాదంలో ఆరు మంది ప్రాణాలను బలిగొన్న సిమెంట్ ట్యాంకర్ లారీ డ్రైవర్ మహదేవ్**



**ఓబులవారిపల్లి ఆగస్టు 29:-** కడప - చెన్నై ప్రధాన రహదారి చిన్న వరంపాడు జూనియర్ కళాశాల సమీపాన గత సంవత్సరం 2023 జూలై 22 తేదీన సాయంత్రం నాలుగు గంటల సమయంలో రాజంపేట వైపు నుండి తమిళనాడు చెందిన టిఎన్ 12 ఏడబ్ల్యు 6888 నంబర్ గల సిమెంటు ట్యాంకర్ లారీ డ్రైవర్ తమిళనాడుకు చెందిన మహదేవ మద్యం సేవించి లారీ నడిపి చిన్నవరం పాడు సమీపాన ఏపీ 04 జెడ్ 0181 నంబర్ గల రాజంపేట ఆర్టీసీ బస్సును లారీ ఢీకొట్టడంతో ఈ ప్రమాదంలో 6 మంది మరణించగా..మరో 29 మందికి గాయాలయ్యాయి. అయితే బస్సులో ప్రయాణించే వ్యక్తుల మరణాలకు కారణమైన డ్రైవర్ మహదేవన్ కు రాజంపేట మూడో అదనపు కోర్టు న్యాయమూర్తి ఎస్.ప్రవీణ్ కుమార్ నాలుగున్నర సంవత్సరం డ్రైవర్ మహదేవన్ కు జైలు శిక్ష విధించినట్లు కోర్టు తీర్పు ఇచ్చిందనీ పోలీసులు తెలిపారు.ప్రమాదం జరిగిన సమయంలో ఓబులవారిపల్లి ఎస్.ఐ శ్రీకాంత్ రెడ్డి క్రైమ్ నెంబర్ 166/2023 కింద యు/ఎస్ 337.304ఎ 304 ఐపిసి గా నమోదు కేసు చేశారని రాజంపేట ఇన్చార్జి సీఐ నరసింహారావు,డి.ఎస్.పి ఎంకే చైతన్య కేసు దర్యాప్తు చేసి..కోర్టుకు చార్జి సీటు దాఖలు చేశారు.ఈ కేసులో మొత్తం 56 మంది సాక్షులను విచారణ జరిపి ట్యాంకర్ లారీ డ్రైవర్ మహదేవ్ కు నాలుగు సంవత్సరాల ఆరు నెలలు జైలు శిక్ష విధించడం జరిగిందని కోర్టు వారు తీర్పు ఇచ్చినట్లు రాజంపేట పోలీసులు విలేకరుల సమావేశంలో తెలియజేశారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి: సీఐ వెంకటరామి రెడ్డి

**ప్యాపిలి, ఆగస్టు 29:-**విద్యార్థులు తమ విద్యార్థి దశలోనే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సీఐ వెంకట రామి రెడ్డి కోరారు. స్థానిక జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు చాటాల పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థులు తమ విద్యార్థి దశలోనే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎందుకంటే ఇది వారిలో నేరాలను చేయడానికి భయాన్ని కలిగిస్తుందివారు మంచి ప్రవర్తనతో జీవించడానికి సహాయపడుతుంది. చట్టాలు, హక్కులు, రాజ్యాంగం గురించి అవగాహన కలిగి ఉండటం, చెడు వ్యసనాలకు దూరంగా ఉండటం ద్వారా విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని గడిపి మంచి స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. పోలీస్ సిబ్బంది, కళాశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## శ్రావ్యమైన పాటలను అందించిన మణి సుధా మ్యూజిక్



**కూకట్ పల్లి ఆగస్టు 29:-** వివేకానంద నగర్ కాలనీ అపార్ట్మెంట్స్ ప్రాంగణంలో కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కమ్యూనిటీహాల్ లో నెలకొల్పిన గణేష్ మండపంలో మణి సుధా మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో సంగీత విభావరి కార్యక్రమం నిర్వహించారు.అకాడమీ నిర్వాహకులు మణి సుధాకర్ పర్యవేక్షణ లో జరిగిన ఈ కార్యక్రమం లో భాగంగా చిన్నారులు ఆలపించిన ఆధ్యాత్మిక పాటలు, రామదాసు,అన్నమాచార్య కీర్తనలు,గణపతి పాటలు ఆకట్టుకున్నాయి.అనంతరం అసోసియేషన్ సభ్యులు చేతుల మీదుగా గాయని,గాయకులకు బహుమతులు ప్రధానం చేశారు.

## పర్యావరణంపై చిన్ననాటి నుండే అవగాహనాలు కలిగి ఉండాలి



**పత్తికొండ రూరల్ ఆగస్టు 29:-**పరిరక్షణపై చిన్ననాటి నుండే విద్యార్థులకు అవగాహన కలిగి ఉంటే పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని ఉపాధ్యాయులు ఎం మారుతి అన్నారు. శుక్రవారం కర్నూలు జిల్లా పత్తికొండ మండలం పులికొండ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పర్యావరణం పై అవగాహన కల్పించారు.వినాయక చవితి రోజు చాలామంది ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు వాడి పర్యావరణాన్ని కలుషితం చేస్తున్నారని,మట్టి విగ్రహాలతోనే పర్యావరణం రక్షించవచ్చని తెలియజేశారు.తరగతి విద్యార్థులతో మట్టితో వినాయకుని ప్రతిమలు చేయించారు.మట్టి వినాయకుడు పర్యావరణ పరిరక్షకుడు అని,పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని విద్యార్థులకు తెలియజేశారు.నిమజ్జనం వేల తల్లిదండ్రుల సంరక్షణలో ఉండాలని తెలియజేశారు.

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

**- విద్యార్థులచే ఊరేగింపు**




**ఉరవకొండ ఆగస్టు 29:-** జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సెంట్రల్ స్కూల్ లో ఘనంగా మేజర్ ధ్యాన్చంద్ క్రీడా దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో గత సంవత్సరము ఏపీ స్కూల్ గేమ్స్ రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు హెచ్ఎం రాజేశ్వరి క్రీడాకారులకు సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు తర్వాత మేజర్ ధ్యాన్చంద్ హాకీ క్రీడ లో దేశానికి అందించినటువంటి పథకాల గురించి అతని యొక్క క్రీడా చరిత్ర గురించి దేశ సేవ గురించి విద్యార్థులకు తెలియజేశారు. క్రీడా పరికరాలు జాతీయ పతాకాలు రంగురంగుల జెండాలతో ఉరవకొండ పురవీధుల గుండాఊరేగారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి,జిల్లా సెపక్తక్రాఅసోసియేషన్ క్రీడాకారులు విన్యాసాలు ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి,పాఠశాల ఫిజికల్ డైరెక్టర్లు మారుతి ప్రసాద్ రాఘవేంద్ర,మంజునాథులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కొండకింది చిన వెంకట్ రెడ్డి దశదినకర్మకు హాజరైన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**యాదాద్రి ఆగస్టు 29:-**స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రముఖ విద్యావేత్త కొండకింది చిన వెంకట్ రెడ్డి దశదిన కర్మలో పాల్గొని ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మంత్రి. "విద్య ప్రతి పౌరుని ప్రాథమిక హక్కు" అన్న నమ్మకంతో విద్యా సంస్థలు నెలకొల్పి, లాభాపేక్ష లేని విద్యను అందించారు. విద్యావేత్తగా ఆయన చేసిన కృషి అపారమైనది అని వారి ఆశయాలు, స్ఫూర్తిని కొనసాగిస్తూ ముందుకు సాగడం మా బాధ్యతగా భావిస్తున్నాను అని మంత్రి వెంకట్ రెడ్డి అన్నారు.

## అభివృద్ధి,సంక్షేమం చంద్రబాబు నాయుడుకి రెండు కళ్ళు

**● టిడిపి రాష్ట్ర కార్యదర్శి కుప్పం పరిశీలకులు గాజుల ఖాదర్ భాష**



**రాయచోటి ఆగస్టు 29:-**అభివృద్ధి,సంక్షేమం చంద్రబాబు నాయుడుకి రెండు కళ్ళు అనిటిడిపి రాష్ట్ర కార్యదర్శి కుప్పం పరిశీలకులు గాజుల ఖాదర్ భాష అన్నారు సూపర్ సిక్స్..సూపర్ హిట్ కావడం వల్ల అటు అభివృద్ధి ఇటు సంక్షేమం రెండింటికి ప్రాధాన్యత ఇవ్వడంలో చంద్రబాబు నాయుడు కి మన రాష్ట్రంలోనే కాక ఇతర రాష్ట్రాల్లో కూడా మద్దతు లభిస్తుందని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు.శుక్రవారం నాడు పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..ప్రముఖ జాతీయ మీడియా ఇండియా టుడే నిర్వహించిన మూడ్ ఆఫ్ నేషన్ ఇండియాలోనే బెస్ట్ చీఫ్ మినిస్టర్ సర్వేలో మూడవ స్థానంలో చంద్రబాబు ఉండడం మన రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టం అన్నారు ఆగస్టు 2024లో ఐదవ స్థానం నుంచి ఫిబ్రవరి 2025 లో నాలుగవ స్థానం నుంచి తాజా సర్వేలో మూడో స్థానంలో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఉండడం ఎంతో గర్వకారణం అన్నారు సూపర్ సిక్స్ పథకాలలో పెన్షన్లు..తల్లికి వందనం అన్న క్యాంటీన్లు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రైతులకు అన్నదాత సుఖీభవ ప్రత్యేక డిఎస్సి నిర్వహించి 16,347 టీచరు పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టడం వల్ల సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయ్యాయని తెలిపారు.చంద్రబాబు నాయుడు ఆయన చేస్తున్న అభివృద్ధి సంక్షేమానికి బెస్ట్ చీఫ్ మినిస్టర్ గా వెల్లడించినందుకు ఇప్పటికైనా వైసీపీ నాయకులు బుద్ధి తెచ్చుకొని తెలుగుదేశం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలకు మద్దతు పలికి ప్రజల్లో అభాసు పాలు కాకుండా చూసుకోవాలని హితవు పలికారు.

## శ్రీ యోగానంద గురివిరెడ్డి స్వామి 14వ ఆరాధన మహోత్సవం

**● బండలాగు పోటీలను ప్రారంభించిన డా.ఎన్ తులసిరెడ్డి**



**వేంపల్లి ఆగస్టు 29:-** మండలంలోని కత్తులూరు పంచాయతీ పరిధిలోని తాటిమాకులపల్లె గ్రామంలో చేపట్టిన బండల లాగు పోటిలను పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి ప్రారభించారు.శుక్రవారం మండలం లోని తాటిమాకులపల్లె గ్రామంలో వెలిసిన శ్రీ శ్రీ యోగానంద గురివిరెడ్డి స్వామి 14 వ ఆరాధన మహోత్సవాలను నిర్వహించారు.దీంతో గురివిరెడ్డి స్వామి ఆరాధనోత్సవంలో ముఖ్య అతిథిగా పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి హజరైనారు. పూజా కార్యక్రమాలు చేపట్టిన అనంతరం భగవద్గీత పారాయణం,అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నడం జరిగింది.అనంతరం బండ లాగు పోటిలను తులసిరెడ్డి ప్రారభించారు.బండ లాగు పోటిల్లో మొదటి బహుమతిని బోజ్జ ఓబుల్ రెడ్డి రూ 50 వేలు అందుకున్నారు.అలాగే రెండోవ బహుమతి కింద తేజేశ్వరరెడ్డి రూ 40 వేలు,మూడవ బహుమతి కింద నంద్యాల విశ్వనాథ్ రెడ్డి రూ 30 వేలు, నాల్గవ బహుమతి కింద ఎద్దుల రవీంద్రనాథ్ రెడ్డి రూ 20 వేలు, ఐదోవ బహుమతి కింద లింగారెడ్డి శ్రీకాంత్ రెడ్డి రూ 10 వేలును గెలుచు కోవడం జరిగింది.దీంతో బహుమతులను ఎమ్మెల్సీ సతీమణి ఉమాదేవి చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. శ్రీ యోగానంద గురివిరెడ్డి స్వామి ఆశ్రమ నిర్వహణ కమిటీ చైర్మన్ పివి మోహన్ రెడ్డి,ఆర్ఎల్వీ ప్రసాద్ రెడ్డి, ఉత్తయ్య, శేఖర్ రెడ్డి,పి రామకృష్ణారెడ్డి,శ్రీరామ్ రెడ్డి,శివారెడ్డి,రమణారెడ్డి,అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న,నాగరాజు,రమణ పాల్గొన్నారు

## ప్రజల బాధలు తీర్చడానికే లోక్ అదాలత్ చట్టం





**ఉరవకొండ ఆగస్టు 29:-**లోక్ అదాలత్ చట్టం-1987భారతదేశ న్యాయశాస్త్రాల వల్ల "కోర్టుకు వెళ్లిన వాడు కొంప కూల్చుకున్నట్లు అనే సూక్తి నుండి "ఓడిన వాడు కోర్టులో ఏడిస్తే, గెలిచిన వాడు ఇంటికొచ్చి ఏడ్చాడని" పురాతననానుడి ఒకటి ఉంది. అదే నిజమనే విధంగా మన న్యాయస్థానలలో న్యాయవిచారణ పేరిట అన్యాయపు విచారణ జరుపుతున్నారు. మన న్యాయశాస్త్రాలైన న్యాయవ్యవస్థ- పౌర న్యాయ విధాన నిర్ణయ శాస్త్రం అధికారాలు-1908, నేర నిర్ణయ విధాన న్యాయ శాస్త్రం/ క్రిమినల్ ప్రోసిజర్ కోడ్- 1973,భారత శిక్షాస్మృతి- 1860,భారత సాక్షాధారాల చట్టం -1872 లోని నిబంధనలను అనుసరించి సత్వర న్యాయ విచారణ చేయాలి.కాని న్యాయశాస్త్రాలపై పూర్తిస్థాయిలో అవగాహన లేని వ్యక్తులను న్యాయమూర్తులుగా,మరికొంతమందిని ప్రభుత్వ న్యాయవాదులుగా నియమిస్తున్నారు.ప్రజాధనాన్ని తమ ఇష్టారీతిగా దుర్వినియోగపరుస్తున్నారు. శీఘ్రంగా విచారణ జరపాల్సిన అంశాలను ఏళ్ళు గడిచినా సత్వర న్యాయం కనుచూపు మేరలో పరిష్కారం లభించని పరిస్థితి ఉన్న ప్రజాస్వామ్యంలోకి వెళ్ళిపోయాము.ఆర్టికల్ 39( ఏ)ప్రకారం ఉచిత న్యాయ సేవ అందించాలనే ఉద్దేశంతో న్యాయ వ్యవస్థ ద్వారా న్యాయం జరిగేటట్లు చూడడానికి ప్రభుత్వాలు కృషి చేయవలసి ఉంటుంది న్యాయసహాయం అందరికీ అందుబాటులో రావాలి.ఆర్థిక దుస్థితి వలన లేక మరే ఇతర కారణం వల్ల గానీ న్యాయాన్ని పొందే అవకాశం కొందరికి లేకుండా పోయే పరిస్థితి ఉండకూడదని ఈ పరిస్థితిని నివారించేందుకు అటువంటి వారికి ఉచిత న్యాయ సహాయాన్ని అందించడానికి తగిన శాసనాలను ఇతర పథకాలను ప్రభుత్వాలు రూపొందించాలి.ఈ ఆర్టికల్ ను 1977లో జరిగిన 42వ రాజ్యాంగ సవరణ ద్వారా ఈ ఆర్టికల్ ను అదనంగా చేర్చబడింది.దాని ద్వారానే లోక్ అదాలత్ చట్టం ప్రజల బాధలను తీర్చడానికే ప్రభుత్వం వారు లోక్ అదాలత్ చట్టం-1987ను అమలులోకి తెచ్చారు.

## సచివాలయాలలో విధులకు హాజరు కాని సిబ్బంది

**● ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్న దృశ్యం**

**● ఇటీవల 11 గంటల సమయం అయిన సచివాలయాలలో కానరాని సిబ్బంది**



**ఓబులవారిపల్లి ఆగస్టు 29:-** ఓబులవారిపల్లి మండలంలో దాదాపు అన్ని సచివాలయాలలోనూ సచివాలయ సిబ్బంది అధికారులు సమయస్ఫూర్తి సమయానికి విధులకు హాజరు కాలేదని విమర్శలు గుర్తిన్నత్తున్నాంయి.ఓబులవారివల్లి మరియు మండలంలో ఉన్న అన్ని పంచాయతీలలోనూ సిబ్బంది విధులకు హాజరై ఆ తరువాత సచివాలయాలలో విధులు నిర్వహించడం లేదని ఆరోపణలు లేకపోలేదు కొన్ని పంచాయితీలు లలో సచివాలయ కార్యాలయాలలో తాళాలు కూడా తీయకుండా జాప్యం చేస్తూ 11 గంటల తర్వాత తాళాలు తీసి విధులకు హాజరవుతున్నారని వాదనలు విమర్శలు మెండుగా వినిపిస్తున్నాయి కొన్ని పంచాయితీలలో డిజిటల్ అసిస్టెంట్లు కార్యదర్శులు ఇతర సిబ్బంది కూడా కార్యాలయాలలో విధులలో ఉండలేదని పలువురు ఆరోపిస్తున్నారు ఏది ఏమైనా ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు ఓబులవారిపల్లి ఎంపీడీవో చొరవచూపి సచివాలయాలకు అప్పుడప్పుడు వెళ్లి పర్యవేక్షణ మరియు పరిరక్షణ తప్పనిసరిగా ఉండాలని ఆయా పంచాయతీల ప్రజలు రైతులు కోరుతున్నారు

## రోడ్డుపై మురికి నీరు ప్రవహించకుండా చర్యలు చేపట్టాలి

**● సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు.**

**వేంపల్లె ఆగస్టు 29 :-**స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ప్రవహిస్తున్నా మురికి నీరు రోడ్డుపై ప్రవహించకుండా పనులు చేపట్టాలని అధికారులను సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు కోరారు.శుక్రవారం స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ప్రవహిస్తున్న మురికి నీటిని రోడ్డు భవనాల శాఖ ఎఇ మనోహర్ రెడ్డి,నాగభూషణం రెడ్డిలతో కలిసి సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు పరిశీలించారు.డ్రెయినేజీ కాలువ అసంపూర్తిగా నిలిచి పోవడంతో రోడ్డుపై మురుగునీరు ప్రవహించడం వలన పాదచారులకు,వాహనాదారులకు చాలా ఇబ్బంది ఉండడంతో పాటు మురుగునీరు వాహనాలు వెళ్లే సమయంలో ప్రజలకు పడుతున్నదని ప్రజలు వారి దృష్టికి తెచ్చారు.డ్రెయినేజీ కాలువల్లో వస్తున్న మురుగు నీటిని పాత కాలువలోకి పోయే విధంగా కలపాలని కోరారు.పాత కాలువ కూడ పూడి పోవడంతో నీరు వెళ్లేందుకు అవకాశం లేకుండా పోయిందని అధికారులు సర్పంచ్ దృష్టికి తెచ్చారు.ప్రస్తుతం పాత కాలువలోకి నీరు పోయే విధంగా చేయాలని సర్పంచ్ కోరారు. ఒక వేళ నీరు పోక పోతే పైపులు వేసి అ పైపుల్లో నీరు పోయే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.సర్పంచ్ ఆదేశాల మేరకు జెసిబితో కాలువను తీసి కొద్ది మేరకు ఉపసమనం కల్పించారు.రోడ్డుపై మురుగు నీరు ప్రవహించకుండా ప్రత్యమ్నాయం తప్పకుండా చేస్తానని సర్పంచ్ ప్రజలకు హామీ ఇచ్చారు.ఈయన వెంట పంచాయతీ సిబ్బంది ఉన్నారు.



## సాయి ఇంజనీరింగ్ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం నిర్వహణ



**రాయచోటి ఆగస్టు 29:-**అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నాడు గిడుగు రామమూర్తి పంతులు గారి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్,ప్రిన్సిపాల్ వైస్ ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు,గిడుగు రామమూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా డాక్టర్ ఎం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ..."తెలుగు భాష ప్రపంచంలోని అత్యంత మధురమైన,శాస్త్రీయమైన భాషలలో ఒకటి.మన సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతిబింబం తెలుగు.ఈ భాషను కాపాడటం,అభివృద్ధి చేయడం ప్రతి తెలుగు వ్యక్తి కర్తవ్యం" అన్నారుకార్యక్రమంలో తెలుగు సాహిత్యం గొప్పతనం,కవుల కీర్తి,ఆధునిక యుగంలో తెలుగు భాష ప్రాధాన్యం వంటి అంశాలపై అధ్యాపకులు ప్రసంగించారు.కొంతమంది అధ్యాపకులు తెలుగు కవితలు,పాటలు చదివి అందరినీ ఆకట్టుకున్నారు."తెలుగు భాషా దినోత్సవం ఒక్క రోజు పండుగ కాదు,ప్రతిరోజూ మనం తెలుగును ఉపయోగించడం ద్వారా దానిని సజీవంగా ఉంచాలి.ఆంగ్ల భాషతో పాటు మన మాతృభాషకు సమాన గౌరవం ఇవ్వాలి" అని తెలిపారు.కార్యక్రమంలో ప్రొఫెసర్లు, సిబ్బంది, పాల్గొని తెలుగు భాష యొక్క వైభవాన్ని స్మరించుకున్నారు.

## డోన్ కేంద్ర విశ్వవిద్యాలయంలో
# అడ్మిషన్లు ప్రారంభం





**డోన్ టౌన్, ఆగస్టు 29:**-డోన్ పట్టణంలోని ప్రభుత్వ ఐటిఐ నందు శుక్రవారం కేంద్ర విశ్వవిద్యాలయంలో ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు చదువు విద్యార్థుల కోసం అడ్మిషన్లు ప్రారంభించడమైనది. చివరి సెప్టెంబర్ 8న ప్రకటించారు. కావున విద్యార్థుల యొక్క ఆధార్ కార్డు వివరా లతో సెప్టెంబర్ 11న డ్రిప్ తీయబడును అని తెలిపారు. సెప్టెం బర్ 12న సెలక్షన్ లిస్టు బోర్డులో వేయబడుననీ విశ్వవి ద్యాల యంలో సెలెక్ట్ అయిన విద్యార్థులు సెప్టెంబర్15 నుండి 20 లోపు చేరాలని సంబంధిత అధికారులు మీడియాకు తెలిపారు.

## ఫుట్‌బాల్ ఫీల్డ్‌ను ప్రారంభించిన
# డోన్ ఎమ్మెల్యే కోట్ల






**డోన్ టౌన్, ఆగస్టు 29:**-జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని డోన్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో కొత్తగా నిర్మించిన ఫుట్‌బాల్ ఫీల్డ్‌ను డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించడమే కాకుండా, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి క్రీడలు ఎంతో కీలకమని అన్నారు. ప్రభు త్వం ప్రతి విద్యాసంస్థలో క్రీడా వసతులను విస్తరించడానికి కృషి చేస్తోందని తెలిపారు. డోన్ ప్రాంతంలో విద్యార్థులకు ఆధునిక క్రీడా సదుపాయాలు అందించడంలో ఈ ఫుట్‌బాల్ ఫీల్డ్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్‌లో మరిన్ని ఆటస్థలా లు, జిమ్‌లు, క్రీడా పరికరాలు ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల ఓటరు జాబితా విడుదల

### - ఓటర్లను జాబితా పరిశీలించాలన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**యాదాద్రి ఆగస్టు 29:-** యాదాద్రి భువనగిరి జిల్లా శుక్రవారం రోజున స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ జాబితా విడుదలయిందని వెంటనే పరిశీలించాలని తెలియజేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.గురువారం ఆగస్ట్ 28న స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ జాబితా విడుదలయిందని ప్రతీ గ్రామ పంచాయితీలో ప్రచురితమయింది. ఆగస్ట్ 29, 30,31 మూడు రోజులు ప్రతీ కార్యకర్త, నాయకులు ఓటరు జాబితా సేకరించి గ్రామ స్థాయిలోనే పరిశీలించి ఆగస్ట్ 31వ తేదీ లోగా అభ్యంతరాలను అధికారుల దృష్టికి తీసుకుపోవాలన్నారు. సెప్టెంబర్ 2న తుది జాబితా విడుదలవుతుందని తెలియజేసారు.



# చదువుతో పాటు క్రీడలలో రాణించాలి








**డోన్ టౌన్, ఆగస్టు 29:-** డోన్ పట్టణం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాతపేట యందు ప్రధానోపాధ్యాయులు పద్మావతమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన విరుపాపురం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి తెలుగు భాషా దినోత్సవం మరియు క్రీడా దినోత్సవం సందర్భంగా గిడుగు రామ్మూర్తి మరియు ధ్యాన్ చంద్ చిత్రపటాలకు పూలమాలలు సమర్పించి నివాళులర్పించినట్లు స్టాఫ్ సెక్రటరీ బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారితో పాటు తెలుగు ఉపాధ్యాయులు రాధ, రాజా కుళ్ళాయప్ప,ఆదినారాయణ, దేవేంద్రప్ప, వ్యాయామ ఉపాధ్యాయులు సుధాకర్,లక్ష్మీ ప్రభావతి, హుస్సేన్ భాను మాట్లాడుతూ దేశభాషలందు తెలుగు లెస్స అన్న శ్రీ కృష్ణ దేవరాయలు అన్న మాటలను గుర్తు చేశారు. విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తెలుగు గొప్ప తనాన్ని అద్భుతంగా తెలిపారు. అలాగే హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా వారి క్రీడా స్ఫూర్తిని తెలియజేశారు. వారు హాకీ ఆడేటప్పుడు బంతి పాదరసం లాగా జారిపోయి ప్రత్యర్థులకు దొరక్కుండా ఆట ఆడుతారని ఈ సందర్భంగా వారిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు రాంప్రసాద్, మాధవి,మనోరంజని, పద్మనాభయ్య, శ్రీనివాసులు,రఘునాథ్, సుబ్బారాయుడు, శివశంకరయ్య, నాగమద్దయ్య, మురళి మోహన్, విజయకుమార్, శ్రీనివాసులు, జయసుబ్బరాయుడు,బాలరంగారెడ్డి, శీను, రవీంద్ర, వసంతకుమారి, శివ రామయ్య, వెంకటేశ్వర్లు, రమేష్, భారతి , ముని రాజు, కిరణ్ ,ప్రసాద్ రావు, మహేష్, అల్లిపీరా, తదితరులు పాల్గొన్నారు.

# మన మాతృ భాషను మర్చిపోవద్దు

● మన మాతృ భాషను మర్చిపోతే అమ్మను మర్చి పోయినట్లె ...





**హన్మకొండ ఆగస్టు 29:-** 66వ డివిజన్ కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాల హసన్ పర్తి యందు తెలుగు భాషా దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ మాట్లాడు తూ అతి ప్రాచీన ద్రావిడ భాషల్లో అత్యంత ప్రధానమైన భాష మన తెలుగు భాష అని సుమారు 8 కోట్ల మందికి మాతృభాష అని ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ యానాం రాష్ట్రాల అధికార భాషగా ఉందని తెలిపినారు. దేశ భాషలందు తెలుగు లెస్స అన్న శ్రీకృష్ణ దేవరాయలు కాలం నుండి ఆదికవి నన్నయ పోతన నేటి ఆధునిక కవులైన దాశరథి కృష్ణమాచార్య డాక్టర్ సి.నారాయణరెడ్డి తెలుగు భాషకు అంతర్జాతీయ స్థాయిలో ఎనలేని ప్రాధాన్యం కల్పించారని కానీ నేడు పాఠశాలలో ఆంగ్ల భాష మోజులో పడి అమ్మ భాష అయినా మన తెలుగు భాషకు ప్రాధాన్యం తగ్గించడం జరుగుతుందని దాని వలన మన తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితులు ఎదురవుతు న్నాయని అన్య భాషలు ఎన్ని నేర్చుకున్నా మన మాతృ భాషను మర్చిపోవద్దు. మన మాతృ భాషను మర్చిపోతే అమ్మను మర్చిపోయి నట్లేనని మన సంస్కృతి విలువలు సాంప్రదాయా లతో మంచి అనుబంధం మాతృ భాషతోనే ఏర్పడు తుందని తెలిపినారు కాబట్టి తెలుగు భాష కనుమరుగై పోకుండా కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రతి తెలుగు వాడిపై ఉందన్నారు అందుకే మన పాఠశాలలో అనేక పర్యావరణ హిత విద్యా కార్యక్రమాలలో భాగంగా ఈ సంవత్సరము మన అమ్మ భాష అయినా తెలుగు భాషను పరిరక్షించ డానికి కృషి చేయడం జరుగు తుందని తెలిపినారు విద్యార్థులచే తెలుగు భాషను నేర్చుకుందాం తెలుగులోనే మాట్లాడుకుందాం అని ప్రతిజ్ఞ చేయించినారు ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు శతక పద్యాల పోటీ కవితలు వ్యాసరచన వక్తృత్వ పోటీలు నిర్వహించి ప్రోత్సహించడం జరుగు తుందని తెలిపినారు నర్సరీ ఎల్కేజీ యూకేజీ విద్యార్థులతో వర్ణమాల అక్షరాలు ప్రదర్శించడం జరిగినది ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీ నారాయణ ఉపాధ్యాయులు జూపాక నాగరాజు రాధా కుమారి అచ్యుత్ రెడ్డి అరుణ సుచిత్ర సిహెచ్ సంధ్య జి సంధ్య ప్రవళిక సరిత దేవిక పాల్గొన్నారు.

# శ్రీ ప్రథమ నందీశ్వర స్వామి దేవస్థానంలో సెప్టెంబర్ 4న కళ్యాణ మండపం, సప్లయర్స్‌కు బహిరంగ వేలం పాటలు









**నంద్యాల, ఆగస్టు 29:**-నంద్యాల పట్టణం లోని శ్రీ ప్రథమ నందీశ్వర స్వామి దేవస్థానంలో కళ్యాణ మండపం లీజు బహిరంగ వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి వి.ఎల్. ఎన్.రామానుజన్ పేర్కొన్నారు.శుక్రవారం శ్రీ ప్రథమ నందీశ్వర స్వామి దేవస్థానం ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. దేవస్థానం ఆవరణలో ఉన్న వైఎస్సార్ కళ్యాణ మండపం ను ఈ నెల 23వ తేదీన స్వాధీనం చేసుకున్నామని అన్నారు.ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 4 న కళ్యాణ మండపం మూడు సంవత్సరాలు లీజుకు ఇచ్చేందుకు బహిరంగ వేలం పాటలు నిర్వహిస్తున్నామని అన్నారు.వేలం పాటలో పాల్గొనేవారు లక్ష డిపాజిట్ చేసి వేల పాటలో పాల్గొనాలన్నారు.వేలం పాట పూర్తి అయిన తర్వాత ఎవరు ఎక్కువ పాడితే వారికే దక్కుతుందని,మిగతా వారికి వారు కట్టిన డబ్బులు వెనక్కి ఇస్తామన్నారు.వేలం పాటలో దక్కించుకున్నవారు కట్టిన లక్ష మూడేళ్ల తర్వాత ఇస్తామన్నారు.అలాగే దేవస్థానం ఆవరణలో ఉన్న రెండు వేలం పాటలు నిర్వహిస్తున్నామని వేలం పాటలో పాల్గొనేవారు 50 వేలు డిపాజిట్ చేసి వేలం పాటల్లో పాల్గొనున్నారు.ఈ రూములు దక్కించుకున్న వారు సప్లయర్,లైటింగ్,ఫ్లవర్ డెకరేషన్ లు ఇక్కడ కళ్యాణ మండపంలో జరిగే పెళ్ళిళ్ళకు సప్లై చేసుకోవచ్చన్నారు.కళ్యాణ మండపం లీజు దక్కించుకున్న వారు కరెంట్ ఛార్జీలు,మున్సిపల్ ట్యాక్స్ తదితర ట్యాక్సులు లీజు దక్కించుకున్న వారే చెల్లించుకోవాలన్నారు.సెప్టెంబర్ 1 నుంచి 4 వ తేదీ ఉదయం 10 లోపు సీల్డ్ కొటేషన్ వేయవచ్చన్నారు.అలాగే దేవస్థానం అభివృద్ధికి దాతలు సహకరించాలన్నారు.ప్రస్తుతం దాతల సహకారంతో అయిదు రూముల రూపుదిద్దుకుంటున్నాయి అన్నారు.దేవస్థానం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం కు దాతలు సహకరించాలన్నారు.వేలం పాటలు పూర్తి అయిన తర్వాత వైఎస్సార్ కళ్యాణ మండపం పేరు మార్చి శ్రీ ప్రథమ నందీశ్వర స్వామి కళ్యాణ మండపంగా పేర మారుస్తామని అన్నారు.కళ్యాణ మండపం నిర్మాణ దాత మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి పేరు అలాగే ఉంటుందని అన్నారు.దేవస్థానం అభివృద్ధికి అందరి సహాయ సహకారాలు అవసరమన్నారు.

## విద్యార్థినులు చదువుతో పాటు
# క్రీడల్లో రాణించాలి

● కెజిబివి పాఠశాల స్పెషల్ ఆఫీసర్ బండారు ఇందిర

● న్యూ లక్ష్మీపురం కేజీబీవీ పాఠశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



**ఖమ్మం, ఆగస్టు 29:-** విద్యార్థినులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని కెజిబివి పాఠశాల స్పెషల్ ఆఫీసర్ బండారు ఇందిర అన్నారు. ఖమ్మం జిల్లా, ముదిగొండ మండలం, న్యూ లక్ష్మీపురం కెజిబివి పాఠశాలలో శుక్రవారం భారత హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బండారు ఇందిరా మాట్లాడుతూ... జాతీయ క్రీడా దినోత్సవంను భారత హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ పుట్టిన రోజైన ఆగష్టు 29న జరుపుకుంటారన్నారు. ఈ దినోత్సవమును భారతీయ క్రీడాకారులు ప్రతి సంవత్సరం వేడుకగా జరుపుకుంటారన్నారు. ధ్యాన్ చంద్ తన జట్టుతో మూడు ఒలింపిక్ బంగారు పతకాలు సాధించి భారతదేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చారని కొనియాడారు. అందుకే ధ్యాన్ చంద్ భారత ప్రభుత్వంచే పద్మభూషణ్ పురస్కారంతో సత్కరించబడ్డాడన్నారు. గొప్ప క్రీడాకారుడుగా పేరు తెచ్చుకున్న ధ్యాన్‌చంద్ గౌరవ సూచకంగా భారతీయ క్రీడాకారులు ప్రతి సంవత్సరం అతని జయంతి రోజు ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవమును జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి రజిని, ఎండి సఫియా, యాస్మిన్, సుజాత, సుమలత, కవిత, పి స్వాతి, బి నిర్మల, డి నాగలక్ష్మి, కె సుకన్య, సిహెచ్ రాధా, జ్యోతి, ఉమాదేవి, రేణుక, పిఈటి పి సునీత, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# రైతులకు దెబ్బమీద దెబ్బ !



ఇప్పటికే యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు పడ్డ రైతులపై దెబ్బమీద దెబ్బ అన్నట్లుగా అకాల వర్షాలు తీవ్రంగా దెబ్బతీసాయి. పలు జిల్లాల్లో విపరీతమైన భారీ వర్షాలతో పంటలన్నీ నీటమునిగాయి. వేసిన పంటలన్నీ నీటి పాలయ్యాయి. పెట్టుబడులు పూర్తిగా తుడిచి పెట్టుకు పోయాయి. అనేక జిల్లాల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ఉత్తకాది రాష్ట్రాల్లోనూ ఇలాగే ఉంది. వరదలు వచ్చిన ప్రతిసారీ పంటనష్టం సకాలంలో అందడం లేదు. ప్రభుత్వం నష్టం అంచనా వేసి ఇచ్చే అరకొర పరిహారం కూడా ఎప్పుడు అందుతుందో తెలియదు. ఇకపోతే యూరియా సమస్య ఇప్పటికీ పరిష్కారం కాలేదు. దీనిని బట్టి రైతులు ఎంతగా ఇబ్బంది పడుతున్నారో అర్థం చేసు కోవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత మాత్రాన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెట్టడం తగదు. బిజెపి నేతలు కూడా స్థానిక సమస్యపై చర్చించకుండా ఇక్కడి ప్రభుత్వంపైనే నిందలు వేసి చేతులు దులుపుకున్నారు. ప్రభుత్వం పలుమార్లు విన్నవించినా పెద్దగా స్పందించలేదు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు కేటాయించిన ఎరువులు కోటాను పరిశీలిస్తే తెలంగాణపై కొంత పక్షపాతం చూపిస్తున్నట్టుగానే కనిపిస్తోంది. ఈ సంవత్సరం పంటల సేద్యం పెరగవచ్చుననే దృష్టితో రాష్ట్రం 20 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించాలని కోరితే, రాష్ట్రానికేంద్రం కేటాయించింది 9.80 లక్షల టన్నులు మాత్రమే. ఆగస్టు ఆఖరినాటికి 8.30 లక్షల టన్నులు సరఫరా చేయాల్సిఉండగా ఈనెల ఆఖరికి వచ్చింది 5.66 లక్షల టన్నులు మాత్రమే. ఆ వివరాలు వ్యవసాయశాఖ మంత్రి పత్రికా ముఖంగా వివరించారు. ఇంకా సుమారు 3 లక్షల టన్నుల లోటు ఉండటం.. సకాలంలో కేంద్రం సరఫరా చేయకపోవటంతో రాష్ట్రవ్యాప్తంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. ఎప్పటికప్పుడు వస్తున్న ఎరువులను మానిటరింగ్ చేస్తూ యూరియాను డిమాండ్ ఉన్న ప్రాంతానికి పంపిస్తున్నామని, రైతులు ఎరువులు దొరకవని ఆందోళన చెందనవసరం లేదని ప్రభుత్వంప్రకటించింది. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ నాయకులు.. పాలకుల వైఫల్యమే అంటూ, ఎరువులు సరఫరా చేయలేని చేతకాని ప్రభుత్వాలంటూ విమర్శనాస్త్రాలు గుప్పిస్తున్నారు. విమర్శలు, మాటలు పక్కకుపెట్టి యుద్ధప్రాతిపదికన ఎరువులు సరఫరా జరిగేలా చూడమని రైతులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. నిజానిజాలు పరిశీలించకుండా రాష్ట్రంలో ఒకరిపై ఒకరు రాజకీయ విమర్శలు చేసుకుంటున్నారు. రైతులు రాత్రింబవళ్లు సహకార బ్యాంకు గోదాముల వద్ద క్యూలైన్లో ఉంటూ.. పట్టా పాస్ బుక్కులు, చివరికి చెప్పులు కూడా క్యూలైన్లలో పెడుతూ, లైన్ లో ఘర్షణలు పడుతూ, కొన్నిచోట్ల లాఠీచార్జీలు జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఎందుకు ఈ పరిస్థితి వచ్చింది దీనికి బాధ్యులు ఎవరన్నది ఆలోచించాలి. రాష్ట్రాలకు యూరియా కేటాయింపులు, సరఫరా పూర్తిగా కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ పరిధిలో ఉంటాయి. రాష్ట్రం గత ఏడాది వేసిన పంటలను దృష్టిలో పెట్టుకుని 10 శాతం విస్తీర్ణం పెరుగుతుందని అంచనా వేస్తూ కేంద్ర ప్రభుత్వానికి ఖరీఫ్ సీజన్ రాకముందే ప్రణాళిక రూపొందించి, 20 లక్షల మెట్రిక్ టన్నులు ఎరువులు కావాలని కేంద్రాన్ని కోరింది. గతంలో ఇచ్చిన 2 లక్షల టన్నులు ఇప్పటికే రాష్ట్రం వద్ద నిల్వలు ఉన్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. ఎప్పటికప్పుడు పంపుతున్నామని.. రూ. 80,000 కోట్లు సబ్సిడీ భరించామని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. యూరియాపై ప్రభుత్వం భరిస్తున్న సబ్సిడీ ఎక్కువగా ఉంది. ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకోవాలి. చైనా నుంచే 20 శాతం దిగుమతి చేసుకోవాలి. సబ్సిడీని తగ్గించుకొనే ఎత్తులో భాగంగా తక్కువలో తెప్పించుకొనే ప్రయత్నం చేస్తుందని కేంద్రంపై విమర్శలు ఉన్నాయి. ఏదేమైనా అన్నదాతలకు అగచాట్లు- తప్పట్లేదు. ప్రస్తుతం వేసిన పంటలకు 15 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రభుత్వాన్ని కోరుతోంది. దాంతో డిమాండు ఎక్కువగా ఉండి.. సరఫరా తక్కువగా ఉండటంతో.. పంపిణీ కేంద్రాల దగ్గర వేకువ జాము నుంచే పడిగాపులు కాస్తున్నప్పటికీ సరుకు కొంతమందికే అందటంతో ఆందోళన మొదలయ్యింది. డిమాండును అడ్డుపెట్టుకొని పలుచోట్ల నల్ల బజారు విక్రయాలు యధేచ్ఛగా రూ.266 బస్తాను రూ. 400 వరకు అమ్ముతున్నారని విమర్శలు వస్తున్నాయి. పారిశ్రామిక అవసరాల కోసం వ్యవసాయ యూరియాను దారి మళ్ళిస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. అతిగా రసాయన ఎరువుల వినియోగం, పంట మార్పిడి విధానం లేనందున నేలలో మంచి బ్యాక్టీరియా నశిస్తుంది. అతిగా నీరు పెట్టడం, ఎరువులు, రసాయనాలు వాడటం వల్ల భూసారం క్షీణిస్తుంది. రసాయన ఎరువులు, గుమ్మరిస్తే ఫల సాయం రెట్టింపు కాదు. దీనిపై రైతాంగంలో అవగాహన పెంచడంలో ప్రభుత్వాల వైఫల్యం.. మన ఆహార భద్రతనే ప్రమాదంలోనికి నడుతుంది. సాగు భూములను కాపాడుకోవాలంటే ఎప్పటికప్పుడు భూసార పరీక్షలు నిర్వహిస్తూ, తగినంత పరిణామంలోనే ఎరువులు చల్లేలా అన్నదాతను చైతన్య పరచాలని భారత వ్యవసాయ పరిశోధన మండలి హెచ్చరించింది. అయితే మోడీ నేతృత్వంలోని కేందప్రభుత్వం ఇప్పటివరకు ఒక్కటంటే ఒక్క రైతు అనుకూల నిర్ణయం తీసుకోలేదు. అప్పుడప్పుడూ మద్దతు ధరలు పెంచడం తప్ప చేసిందేమీ లేదు. రైతుల సంఘాల నుంచి వ్యతిరేకతలు, ఆందోళనలు వస్తున్నా చర్చించడం లేదు. సాగుచట్టాలు తీసుకుని వచ్చాక అవి ఎందుకు మంచివో చెప్పలేక పోయింది. వాటిని రద్దుచేస్తున్న సమయంలోనూ ఎందుకు రద్దు చేస్తుందో చెప్పలేదు. గత పదేళ్లలో దేశవ్యాప్తంగా జాతీయ సాగు విధానం తీసుకుని రావవడంలోనూ.. దేశీయంగా పంటలను ప్రోత్సహించడంలోనూ విఫలమయ్యింది. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న మోడీ పండించిన పంటలను కొనుగోలు చేసే దిక్కు లేకుండా చేసింది. దేశీయంగా పంటలు పండుతున్నా ఎగుమతులపై ఆంక్షలు విధిస్తున్నారు. దీంతో రైతులు పోరుబాట పడుతున్నారు. ఈ పరిస్థితి నుంచి బయటపడే విధానాలు రావాలి. అందుకు తగిన కృషి చేయాలి.

# ఉపరాష్ట్రపతి ఎన్నికలపై బిఆర్ఎస్ అనాసక్తి



## ఎన్నికకు దూరంగా ఉండాలనే యోచనలో పార్టీ

**హైదరాబాద్,ఆగస్ట్29:** ఉప రా ష్ట్రపతి ఎన్నికల సమయం దదగ్గర పడుతున్నా విపక్ష బిఆర్ఎస్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కాంగ్రెస్, ఎన్‌డిఎ కూటమిలకు తాము దూరమని ఇప్పటికే కెటిఆర్ ప్రకటించారు. ఈ రెండింటి వల్ల ఒరిగిందేమీ లేదని అంటోంది. దీనిని బట్టి చూస్తుంటే ఉప రాష్ట్రపతి ఎన్నికకు దూరంగా ఉండాల ని బిఆర్ఎస్ పార్టీ నిర్ణయించినట్లు తెలుస్తుంది. ఎన్నికల్లో పాల్గొనడం వల్ల వచ్చే ఉపయోగం ఏమీ లేదని కెటిఆర్ గట్టిగానే వాదిస్తున్నారు. దీంతో వచ్చే నెల 9న జరుగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నకిలో ఎన్‌డిఎ అభ్య ర్థికి గానీ, విపక్షాల అభ్యర్థికి గానీ ఓటు వేయకుండా తటస్థంగా ఉండాలని పా ర్ట అధిష్టానం నిర్ణయించినట్లు సమాచారం. ఈ విషయంపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. తెలంగాణ రాష్ట్ర నికి సెప్టెంబర్ 9లోపు ఎవరు 2 లక్షల టన్నుల ఎరువులు తీసుకువస్తా రో ఆ పార్టీ ఉపరాష్ట్రపతి అభ్యర్థికి బిఆర్ ఎస్ మద్దతు ఇస్తుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తేల్చి చెప్పారు. అయితే ఇప్పటివరకు కెటిఆర్ డిమాండ్ పై కాంగ్రెస్ పార్టీ కానీ, బిజెపి పార్టీ స్పందించలేదు. నిజానికి యూరియా సమస్య కేంద్ర ప్రభుత్వం చేతుల్లో ఉంటుంది. దీనికి కాంగ్రెస్‌తో పెద్దగా సంబంధం లేదు. అందువల్ల అధికార పార్టీ యూరియా సరఫరా చేస్తే బిజెపికి మద్దతు ఇచ్చే అవకాశం ఉంది. ఉపరాష్ట్రపతిగా ఉన్న జగదీప్ దన్‌ఖడ్ రాజీనామాతో ఇప్పుడు ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికలు జర గబోతున్నాయి. ఓటింగ్ విషయంలో బిఆర్ఎస్ వ్యూహం ఏంటనే విషయం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఈ ఎన్నికలో పార్లమెంట్ ఉభయ సభల సభ్యులే ఓటర్లు. బిఆర్ఎస్‌ఉకు లోక్‌సభలో ప్రాతినిధ్యం లేదు. ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీకి రాజ్యసభలో వద్దిరాజు రవిచంద్ర, దీవకొండ దామోదర్ రావు, పార్థసారథి రెడ్డి, కె.ఆర్ సురేష్ రెడ్డిలు ఎంపీలుగా కొనసాగుతున్నారు. వీళ్లు ఎవరికి ఓటే స్తారనేది ఆసక్తికరంగా మారింది. 2022లో జరిగిన రాష్ట్రపతి ఎన్నికలలో ఎన్‌డిఎ కూటమి తరఫున ద్రౌపది ముర్ము, ఇండియా కూటమి తరఫున మాజీ కేంద్ర మంత్రి యశ్వంత్ సిన్హా పోటీ-చే యగా, అప్పుడు తెలంగాణ సిఎంగా ఉన్న కెసిఆర్ ఇండియా కూటమి అభ్యర్థి యశ్వంత్ సి న్హాకు మద్దతు ప్రకటించారు ప్రస్తుతం ఉప రాష్ట్రపతి ఎన్నిక జరుగుతున్న నేపథ్యంలో బిఆర్ఎస్ ఎలాంటి వైఖరిని తీసుకోబో తున్నారన్నది చర్చనీయాంశంగా మారిం ది. బిజెపిలో బిఆర్ఎస్ పార్టీని విలీనం చే సేందుకు ప్రయత్నాలు జరిగాయనే ప్రచా రం ఇటీ-వల విస్తృతంగా జరిగింది. ఇలాం టి సమయంలో ఎన్‌డిఎ అభ్యర్థికి మద్దతు ఇస్తే బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటే అనే అంటూ మరోసారి విలీన ప్రచారం తెర మీదికి వ చ్చే అవకాశం ఉంటుందని, ఒకవేళ విపక్షాల అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతు ఇస్తే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని సపోర్ట్ చేశారన్న ప్రచారం జరుగుతుందని పార్టీ అధి ష్టానం భావిస్తున్నట్లు- తెలుస్తోంది. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ప్రాధాన్యతల కారణంగా ఎవరికి మద్దతు ఇచ్చినా సమస్య తలెత్తిందని, కాబట్టి ఉపరాష్ట్ర ఎన్నికలో తటస్థంగా ఉండడమే ఉత్తమం అని నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. కెటిఆర్ కూఆ తన సన్నిహితలు వద్ద ఇలాంటి వ్యాఖ్యలే చేశారని అంటున్నారు. అంతెందుకు బహిరంగంగా కూడా ఆయన ఇవే వ్యాఖ్యలు చేశారు. కాబట్టి ఉపరాష్ట్రపతి ఎన్నికకుదూరంగా ఉండడమే మంచిదనే అభిప్రాయంలో పార్టీ ఉంది.

# ఆయల్‌పామ్‌కు అనుకూల వాతావరణం

- సాగు చేసే రైతులకు ప్రత్యేక ప్రోత్సాహం




**ఖమ్మం,ఆగస్ట్29:** రాష్ట్రంలో ఆయిల్ పాం సాగుకు అనుకూల వాతావరణం ఉందని, దీంతో జిల్లాలో రైతులను పెద్ద ఎత్తున ప్రోత్స హిస్తున్నారు. పంట పెట్టుబడులను తగ్గించే ప్రయత్నంలో భాగంగా అనేక జిల్లాల్లో ఆయిల్ పామ్‌కు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందచేస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా దీనిని కొనసాగిస్తోంది. ప్రత్యేకించి వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కూడా రైతులను ప్రోత్సహిస్తున్నారు. ఈ క్రమంలో రైతులకు పదేపదే ఇదే విషయం చెప్పి వారిని ఆయిల్ పామ్ సాగువైపు మళ్లేలా చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో రైతులు పెద్ద ఎత్తున సాగు చేసేందుకు ముందు కొచ్చారు. దీనికి సంబంధించి హార్టికల్చర్ శాఖ ఒక నివేదిక రూపొందించింది. ఖమ్మం, సిద్దిపేట, నిజామాబాద్ తదితర జిల్లాల్లో ఇప్పటికే సాగు చేపట్టారు. వాతారణంతో పాటు,నీటి లభ్యత కూడా ఎక్కువగా ఉందని అధికారులు అంచనాకు వచ్చారు. ఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం,వరంగల్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఈ పంట సాగు చేసేందుకు అనుకూలంగా ఉంది. నూనె గింజల ఉత్పత్తికి ఉష్ణోగ్రతలు,సాగుకు అనుగుణంగా దిగుబడి ఇచ్చే నేలలు ఉన్నాయని అధికారులు వెల్లడించారు. ఫలితంగా రైతాంగం ఆయిల్ పాం సాగుకు ఆసక్తి చూపుతు న్నారు. ఎకరా వరి సాగయ్యే నీటితో మూడెకరాల పామాయిల్ పంట సాగవుతుందని, అంతర పంటలతో అధిక లాభాలు వస్తాయని చెబుతున్నారు. ఆయిల్ పాం సాగుపై మొదటి నుంచీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారు. ఎప్పటికప్పుడు అధికారులతో సమన్వయం చేస్తున్నారు. జిల్లాలో ఇప్పటివరకు వర్షాలు కురిసి నీరు సమృద్ధిగా ఉంటే వరి పండిస్తున్నారు. ఆయిల్ పాం ప్రత్నామ్నాయ పంట కానుంది. రాబోయే రెండేండ్లలో తెలంగాణ వ్యాప్తంగా 42,250 ఎకరాల్లో సాగుచేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టు కుంది. ఇప్పటికే 2,500 ఎకరాల్లో తెలంగాణ ఉద్యానవన శాఖ ప్రయోగాత్మకంగా ప్రారంభించింది. మొత్తం 246 మండలాలు అనుకూలంగా ఉన్నట్లు సర్వేలో తేలింది. ఈ సాగు వల్ల రైతులను పంట మార్పిడి వైపు ప్రోత్సహించినట్లు అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.అందుకే దీనివైపు రైతులు మొగ్గు చూపేలా చేస్తోంది. ఖమ్మం, నిజామబాద్ లాంటి జిల్లాలు ప్రయోగాలకు ప్రసిద్దం. ఇప్పటికైతే ఇక్కడ అడుగు పడలేదు. అయితే ఏదైనా పంటప్రయోగం జరగగాలంటే ఇక్కడి రైతులు ముందుకు వస్తారు. వ్యవసాయశాఖ ఈ మేరకు ఆయా జిల్లాల్లో అనుకూలంగా ఉన్న పరిస్థితులను అంచనా వేస్తున్నారు. ప్రోత్సాహం అందించడంతో పాటు సబ్సిడీ కూడా అందుతున్న కారణంగా ఆయిల్ పామ్ సాగు చేసేందుకు రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. ఆయిల్ పామ్ సాగు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తోంది. మొక్కదశ నుంచి మార్కెటింగ్ వరకు అన్ని రకాలుగా సాయం చేయనుంది. రైతులకు మొక్కను రూ.25లకే అందిస్తారు. మొక్కలను కూడా ఉపాధిహామీ పథకం కింద అధికారులు నాటించనున్నారు. మొక్కలను పెంచడానికి ఈ ప్రాంతంలోనే అధికారులు నర్సరీని కూడా ఏర్పాటు చేయనున్నారు. సబ్సిడీపై వారికి డ్రిప్ పరికరాలు ఇవ్వనున్నారు. మార్కెట్ సౌకర్యం కల్పించేందుకు జైపూర్ వద్ద ఆయిల్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయనున్నారు. దీంతో రైతులకు మార్కెటింగ్ సౌకర్యం కోసం తిప్పలు కూడా తప్పనున్నాయి. ఇక సాగు విషయానికి వస్తే ఖర్చు కూడా తక్కువగా ఉంటుందని, నామమాత్రపు ఎరువులు వాడితే సరిపోతుందని అధికారులు చెబుతున్నారు.

# గిడుగు రామ్మూర్తి జయంతి

## నేడు తెలుగు భాషా దినోత్సవం

**విజయనగరం,ఆగస్ట్29:** తెలుగులో వాడుక భాషా ఉద్యమ పితామహుడైన గిడుగు వెంకట రామమూర్తి తెలుగు కోసం ఎంతగానో కృషి చేశారు. ఆయన ఉద్యమ ఫలితంగా వాడుక భాషకు మర్యాద దక్కింది. గ్రాంధిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుకభాషలోకి తీసుకు వచ్చి, తెలుగులో వ్యావహారిక భాషోద్యమానికి మూలపురుషుడైనారు. గిడుగు రామ్మూర్తి జనవరి 22, 1940న మరణించారు. గిడుగు రామ్మూర్తి జయంతి ఆగస్టు 29 ని 'తెలుగు భాషా దినోత్సవం' గా జరుపుకుంటున్నాము. ఆగష్టు 29, 1863న శ్రీకాకుళం జిల్లా పర్వతాలపేట గ్రామంలో జన్మించారు. తండ్రి వీర్రాజు పర్వతాలపేట ఠాణాలో రెవెన్యూ అధికారిగా పనిచేస్తుండేవారు. చిన్న వయస్సులోనే రామమూర్తి తండ్రిని కోల్పోయారు. విజయనగరంలో మేనమామగారి ఇంట్లో ఉంటూ రామమూర్తి చదువు కొనసాగించారు. 1879లో మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణుడయ్యారు.ఆ రోజుల్లో గురజాడ అప్పారావుకు సహాధ్యాయి... ఆరోజుల్లోనే అతనికి దగ్గర అడవుల్లో ఉండే సవరల భాష నేర్చుకొని వాళ్ళకు చదువు చెప్పాలనే కోరిక కలిగింది. తెలుగు, సవరభాషలు రెండూ వచ్చిన ఒక సవర వ్యవహర్తను ఇంట్లోనే పెట్టుకొని సవర భాష నేర్చుకున్నారు. సవరభాషలో పుస్తకాలు రాసి సొంతడబ్బుతో స్కూళ్ళు పెట్టి అధ్యాపకుల జీతాలు చెల్లించి సవరలకు వాళ్ళ భాషలోనే చదువు చెప్పే ఏర్పాట్లు చేశారు. మద్రాసు ప్రభుత్వం వారు ఈ కృషికి మెచ్చి 1913లో 'రావ్ బహదూర్' బిరుదు ఇచ్చారు. భాషాశాస్త్రంలో అప్పుడప్పుడే వస్తున్న పుస్తకాలు చదివి వ్యాకరణ నిర్మాణ విధానం నేర్చుకొన్నారు. ముప్ఫై అయిదేళ్ళ కృషితో 1931లో ఇంగ్లీషులో సవరభాషా వ్యాకరణాన్ని, 1936లో సవర-ఇంగ్లీషు కోశాన్ని నిర్మించారు. మద్రాసు ప్రభుత్వం వారు గిడుగు ఆంగ్లంలో తయారుచేసిన సవరభాషా వ్యాకరణాన్ని 1931లోను, సవర-ఇంగ్లీషు కోశాన్ని 1938లోను అచ్చువేశారు. 1934లో ప్రభుత్వం అతనికి 'కైజర్-ఇ-హింద్ ' అనే స్వర్ణ పతకాన్నిచ్చి గౌరవించింది.




# బీసీసీఐ అధ్యక్ష పదవికి రోజర్ బిన్నీ రాజీనామా



బీసీసీఐలో పెద్ద మార్పు జరిగింది. అధ్యక్షుడు రోజర్ బిన్నీ తన పదవికి రాజీనామా చేశారని వార్తలు వస్తున్నాయి. ఆయన స్థానంలో ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా తాత్కాలిక అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినట్లు సమాచారం. కొత్త అధ్యక్షుడు ఎన్నికయ్యే వరకు శుక్లా ఈ పదవిని నిర్వహించనున్నారు. రోజర్ బిన్నీ 2022లో సౌరవ్ గంగూలీ తర్వాత బీసీసీఐ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. ఆయన జూలై 19న ఆయన 70 ఏళ్ల వసంతంలోకి అడుగుపెట్టారు. బీసీసీఐ నిబంధనల ప్రకారం 70 ఏళ్లు దాటిన ఏ ఆఫీస్ బేరర్ అయినా.. ఈ పదవిలో కొనసాగలేరు. అందుకే బిన్నీ రాజీనామా చేసినట్లుగా సమాచారం. 65 ఏళ్ల రాజీవ్ శుక్లా 2020 నుంచి బీసీసీఐ ఉపాధ్యక్షుడిగా ఉన్నారు. సెప్టెంబర్‌లో జరిగే వార్షిక సమావేశంలో కొత్త అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. అప్పటి వరకు శుక్లా బీసీసీఐ పనులను చూస్తారు. రాష్ట్ర యూనిట్లు కలిసి కొత్త అధ్యక్షుడిని నిర్ణయిస్తాయి. ఇటీవల జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశానికి శుక్లా అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో భారత జట్టుకు కొత్త స్పాన్సర్‌ను ఎంపిక చేయడం గురించి చర్చించారు. డ్రీమ్ 11 ఇప్పటి వరకు స్పాన్సర్‌గా ఉండేది, కానీ ఇప్పుడు వారు తప్పుకున్నారు. సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్ ప్రారంభం కానుంది. కానీ కొత్త స్పాన్సర్‌ను ఇంత తక్కువ సమయంలో కనుగొనడం కష్టమని అపెక్స్ కౌన్సిల్ చెప్పింది. టెండర్లు, చట్టపరమైన ప్రక్రియలు, సాంకేతిక అంశాలు పూర్తి చేయడానికి సమయం కావాలి. ఆసియా కప్ కోసం తాత్కాలిక స్పాన్సర్‌ను ఎంచుకోవడం లేదని.. 2027లో జరిగే వన్డే ప్రపంచకప్ వరకు రెండున్నర సంవత్సరాల పాటు భారత జట్టుకు స్పాన్సర్‌గా ఉండే సంస్థ కోసం చూస్తున్నట్లు తెలిపారు.

# పీవీ సింధు అద్భుత విజయం

## •క్వార్టర్ ఫైనల్‌కు చేరిన సింధు



బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్స్‌లో భారత స్టార్ షట్లర్, మాజీ ఛాంపియన్ పీవీ సింధు దుమ్మురేపుతోంది. గత కొన్ని నెలలుగా ఫామ్‌లేమితో ఇబ్బంది పడిన సింధు.. ప్రతిష్టాత్మక టోర్నీలో అద్వితీయమైన ప్రదర్శనతో క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. గురువారం జరిగిన మహిళల సింగిల్స్ ప్రీక్వార్టర్స్‌లో సింధు 21-19, 21-15 తేడాతో ప్రపంచ రెండో ర్యాంకర్, చైనా షట్లర్ వాంగ్ జి యిపై విజయం సాధించింది. 48 నిమిషాల పాటు సాగిన ఈ పోరులో పూర్తి ఆధిపత్యం చెలాయించిన సింధు వరుస గేమ్‌లను కైవసం చేసుకుంది. ఈ గెలుపుతో వాంగ్‌పై తన ముఖాముఖి రికార్డ్‌ను 3-2తో మెరుగుపరుచుకుంది. తొలి గేమ్‌లో ప్రత్యర్థి నుంచి ప్రతిఘటన ఎదురైనా.. సింధు తన అనుభవంతో గేమ్ పాయింట్ సాధించింది. శుక్రవారం సాయంత్రం 4.20 గంటలకు ప్రారంభమయ్యే క్వార్టర్ ఫైనల్లో ఇండోనేషియా ప్లేయర్ పుత్రి కుసుమవర్ధనితో సింధు తలపడనుంది. 38వ ర్యాంకర్ అయిన పుత్రి కుసుమవర్ధనితో 12వ ర్యాంకర్ పీవీ సింధు ఇప్పటి వరకు ఒకే ఒక్క మ్యాచ్ ఆడి గెలిచింది. గతేడాది జరిగిన ఉబెర్ కప్ గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లో సింధు 21-15, 21-17 తేడాతో పుత్రి కుసుమ వర్ధనిపై విజయం సాధించింది. ఈ రికార్డ్ ప్రకారం సింధు సునాయసంగా సెమీఫైనల్ చేరడం ఖాయంగా కనిపిస్తోంది. బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్స్‌లో సింధుకు మెరుగైన రికార్డ్ ఉంది. 2019లో స్వర్ణ పతకం సాధించిన సింధు.. 2017, 2018 టోర్నీలో రజత పతకాలు అందుకుంది. 2013, 2014లో క్యాంస్య పతకాలు సాధించింది. ఈ సారి తిరిగి స్వర్ణం సాధించాలనే పట్టుదలతో ఉంది. పురుషుల డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి జోడీ క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. గురువారం జరిగిన ప్రీక్వార్టర్స్‌లో సాత్విక్-చిరాగ్ 19-21, 21-15,21-17 తేడాతో చైనాకు చెందిన లియాంగ్, వాంగ్ జోడీని మట్టికరిపించింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో ధ్రువ్ కపిల-తనీషా క్రాస్టో జోడీ ప్రపంచ ఐదో ర్యాంక్ జంటకు షాకిచ్చింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో ధ్రువ్ పిల-తనీషా క్రాస్టో జోడీ ప్రపంచ ఐదో ర్యాంక్ జంటకు షాకిచ్చింది. ప్రీక్వార్టర్స్‌లో భారత ద్వయం ధ్రువ్-పిల 19-21, 21-12, 21-15తో టాంగ్ చున్-యింగ్ సూట్(హాంకాంగ్) జంటపై గెలుపొందింది. పురుషుల సింగిల్స్ రెండో రౌండ్‌లో హెచ్ఎస్ ప్రణయ్ 8-21, 21-17, 21-23తో ఆండర్స్ ఆంథోన్సెన్(డెన్మార్క్) చేతిలో పరాజయం చవిచూశాడు.

# సమీర్ రిజ్వి ఊచకోత..



యూపీ ప్రీమియర్ లీగ్ 2025లో సమీర్ రిజ్వి బ్యాట్ గర్జిస్తోంది. ఈ లీగ్‌లో కాన్పూర్ సూపర్‌స్టార్స్ జట్టుకు నాయకత్వం వహిస్తున్న సమీర్ మరోసారి సిక్స్‌లు, ఫోర్లు బాదాడు. ఈరోజు లక్నో ఫాల్కన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సమీర్ రిజ్వి కేవలం 32 బంతుల్లో అజేయంగా 76 పరుగులు చేసి జట్టుకు 8 వికెట్ల విజయాన్ని అందించాడు. 163 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన కాన్పూర్ జట్టు సమీర్ మెరుపు బ్యాటింగ్ కారణంగా కేవలం 15.4 ఓవర్లలోనే లక్ష్యాన్ని చేరుకుంది. బ్యాటింగ్‌కు దిగిన సమీర్ రిజ్వి ఆటను చాలా స్లోగా ప్రారంభించాడు. ఆ విధంగా మొదటి 15 బంతుల్లో కేవలం 12 పరుగులు మాత్రమే చేశాడు. కానీ, ఆ తర్వాత లక్నో బౌలర్లపై దాడి చేయడం ప్రారంభించిన సమీర్ రిజ్వి తరువాతి 17 బంతుల్లో 9 సిక్సర్లు బాదాడు. గొప్ప విషయం ఏమిటంటే చివరి 11 బంతుల్లో 7 సిక్సర్లు, 2 ఫోర్లు బాదాడు. సమీర్ రిజ్వి చివరి వరకు నాటౌట్‌గా నిలిచాడు. తన జట్టుకు విజయం అందించిన తర్వాతే తిరిగి వచ్చాడు.

# గతం గురించి నేను ఎప్పుడూ చింతించను

## నేను ఎవరినీ నిందించాలనుకోవడం లేదు

## భారత క్రికెట్ జట్టు ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ

భారత క్రికెట్ జట్టు ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించి తరచుగా వార్తల్లో నిలుస్తున్నాడు. షమీ 2014లో హసిన్ జహాన్‌ను వివాహం చేసుకుని, నాలుగు సంవత్సరాలుగా విడివిడిగా జీవిస్తున్నారు. షమీతోపాటు అతని కుటుంబం శారీరకంగా, మానసికంగా హింసించారని హసిన్ జహాన్ ఆరోపించిన సంగతి తెలిసిందే. హసిన్ జహాన్ గృహ హింస, మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలు కూడా చేసింది. షమీకి చాలా మంది మహిళలతో అక్రమ సంబంధాలు ఉన్నాయని కూడా ఆమె ఆరోపించింది. మహ్మద్ షమీ కూడా ఈ ఆరోపణలన్నింటినీ ఖండించారు. ఇటీవల షమీ హసిన్ జహాన్‌ను వివాహం చేసుకున్నందుకు చింతిస్తున్నట్లు సమాధానం ఇచ్చినట్లు తెలుస్తోంది. హసిన్ జహాన్ సోషల్ మీడియా పోస్టుల ద్వారా నిరంతరం మహమ్మద్ షమీని లక్ష్యంగా చేసుకుంటూ వస్తోంది. ఆమె సోషల్ మీడియా, న్యూస్ ఛానెళ్లలో షమీకి వ్యతిరేకంగా మాట్లాడుతోంది. ఈ నెల ప్రారంభంలో, జహాన్ షమీని 'ఉమెనైజర్' అని కూడా పిలిచింది. అతను తన స్నేహితురాళ్ల పిల్లలకు ప్రాధాన్యత ఇస్తాడని, వారికి ఖరీదైన బహుమతులు ఇస్తాడని, తన కుమార్తె ఐరాను పూర్తిగా విస్మరిస్తాడని ఆరోపించిన సంగతి తెలిసిందే. ఇటీవల జరిగిన ఒక ఇంటర్వ్యూలో షమీ తన వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడుతూ, గతంలో జీవించడం తనకు ఇష్టం లేదని అన్నారు. తన వివాహం



గురించి తనకున్న విచారం గురించి అడిగినప్పుడు, షమీ, "అలా వదిలేయండి. గతం గురించి నేను ఎప్పుడూ చింతించను. పోయినది పోయింది. నేను ఎవరినీ నిందించాలనుకోవడం లేదు, నన్ను కూడా నిందించాలనుకుంటున్నాను. నా క్రికెట్ పై దృష్టి పెట్టాలనుకుంటున్నాను. నాకు ఈ వివాదాలు అవసరం లేదు" అని అన్నారు. షమీ ఒక్కడే కాదు, వైవాహిక జీవితం సమస్యలతో నిండిన మరికొందరు క్రికెటర్లు కూడా ఉన్నారు. భారత మాజీ బ్యాట్స్‌మన్ శిఖర్ ధావన్ కూడా తన భార్య ఆయేషా ముఖర్జీ నుంచి విడాకులు తీసుకున్నాడు. ఈ సంవత్సరం, భారత స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్, ధనశ్రీ వర్మ కూడా విడాకులు తీసుకున్నారు. ధావన్, చాహల్, హార్దిక్ పాండ్యా కూడా వారి భాగస్వాములతో వివాదాల్లో చిక్కుకున్నారు. ఈ క్రమంలో షమీ మాట్లాడుతూ 'దర్యాప్తు చేయడం మీ పని. మమ్మల్ని ఎందుకు ఉరితీయాలనుకుంటున్నారు మరొక వైపు కూడా చూడండి. నేను క్రికెట్‌పై దృష్టి పెడతాను, వివాదాలపై కాదు' అంటూ సమాధానం ఇచ్చాడు. షమీ ఇటీవలే దులీప్ ట్రోఫీలో తూర్పు జోన్ తరపున ఆడుతూ పోటీ క్రికెట్‌లోకి తిరిగి వచ్చాడు. 34 ఏళ్ల అతను బెంగళూరులో నార్త్ జోన్‌తో జరిగిన మొదటి రోజున 17 ఓవర్లలో 55 పరుగులకు 1 వికెట్ తీసుకున్నాడు. షమీ చివరిసారిగా మే 2న ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ప్రాతినిధ్యం వహించాడు. 2025 ఐపీఎల్ సీజన్ షమీకి మంచిది కాదు. అతను 9 మ్యాచ్‌ల్లో కేవలం 6 వికెట్లు మాత్రమే తీసుకున్నాడు. సెప్టెంబర్‌లో జరగనున్న ఆసియా కప్‌నకు కూడా అతను జట్టులో ఎంపిక కాలేదు. మార్చిలో ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత అతను జాతీయ జట్టు తరపున ఆడలేదు.

# స్వస్తిక్ చికారా అద్భుతమైన ప్రదర్శన



ఉత్తర ప్రదేశ్ ప్రీమియర్ లీగ్ 2025 20వ మ్యాచ్ భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి ఎకానా క్రికెట్ స్టేడియంలో జరిగింది. ఇందులో లక్నో ఫాల్కన్స్ మీరట్ మావెరిక్స్‌తో తలపడింది. ఈ మ్యాచ్‌లో, రింకు సింగ్ కెప్టెన్సీలో మీరట్ మావెరిక్స్ భారీ విజయాన్ని సాధించింది. మరోవైపు, లక్నో ఫాల్కన్స్ జట్టు పూర్తిగా విఫలమైంది. ఆ జట్టు బౌలర్లు ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయారు. రింకు సింగ్ జట్టు టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకుంది. అది సరైనదని నిరూపితమైంది. స్వస్తిక్ చికారా జట్టుకు అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చాడు. అతను 31 బంతులు ఎదుర్కొని 55 పరుగులు చేశాడు. ఇందులో 4 ఫోర్లు, 4 సిక్సర్లు ఉన్నాయి. ఆ తర్వాత, రుతురాజ్, రింకు సింగ్ మైదానంలో ఫోర్లు, సిక్సర్ల వర్షం కురిపించారు. రింకు సింగ్ 27 బంతుల్లో 211.11 స్ట్రైక్ రేట్‌తో 57 పరుగులు చేశాడు. అతను తన ఇన్నింగ్స్‌లో 3 ఫోర్లు, 4 సిక్సర్లు బాదాడు. మరోవైపు, రుతురాజ్ శర్మ 37 బంతుల్లో 74 పరుగులతో అజేయంగా ఇన్నింగ్స్ ఆడాడు. రుతురాజ్ శర్మ తన ఇన్నింగ్స్‌లో 5 ఫోర్లు, 5 సిక్సర్లు బాదాడు. ఆ తర్వాత, హృతిక్ వాట్స్ చివరి ఓవర్‌లో తుఫాను ఇన్నింగ్స్ ఆడి జట్టును భారీ స్కోరుకు తీసుకెళ్లాడు. హృతిక్ వాట్స్ 437.50 స్ట్రైక్ రేట్‌తో కేవలం 8 బంతుల్లో 35 పరుగులు చేశాడు. ఈ సమయంలో, అతను 2 ఫోర్లు, 4 సిక్సర్లు బాదాడు. దీని కారణంగా రింకు జట్టు 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 233 పరుగులు చేయగలిగింది. ఈ ఇన్నింగ్స్‌లో, మీరట్ మావెరిక్స్ జట్టు మొత్తం 17 సిక్సర్లు బాదింది. 234 పరుగులకు ప్రతిస్పందనగా, లక్నో ఫాల్కన్స్ 18.2 ఓవర్లలో 140 పరుగులు చేసి ఆలౌట్ అయింది. లక్నో ఫాల్కన్స్ తరపున సమీర్ చౌదరి అత్యధికంగా 46 పరుగులు చేశాడు. అతను తప్ప, ఏ బ్యాటర్ కూడా 30 పరుగుల మార్కును చేరుకోలేకపోయాడు. మరోవైపు, మీరట్ మావెరిక్స్ తరపున ఈ ఇన్నింగ్స్‌లో యష్ గార్గ్, జీషన్ అన్సారీ గరిష్టంగా 3-3 వికెట్లు తీశారు. అదే సమయంలో, విజయ్ కుమార్, కార్తీక్ త్యాగి తలా 2-2 బ్యాట్స్‌మెన్‌లను తీసుకున్నారు. దీని కారణంగా ఆ జట్టు 93 పరుగుల తేడాతో విజయం సాధించగలిగింది.

# బౌలర్లు ఎవరైనా నాకు ఒక్కటే...

## టీమ్ఇండియా సీనియర్ బ్యాటర్ రోహిత్ శర్మ

టీమ్ఇండియా సీనియర్ బ్యాటర్ రోహిత్ శర్మ సిక్స్‌లు బాదడంలో చాలా స్పెషల్. బుల్లెట్లలా దూసుకొస్తున్న బంతులను సైతం రోహిత్ స్టాండ్స్‌కు మళ్లించగలడు. ఇక బౌన్సర్‌ను అతడు కొట్టే పుల్ షాట్‌కు సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. అందుకే అతడికి హిట్‌మ్యాన్ అనే పేరుంది. అలా ఇంటర్నేషనల్ క్రికెట్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన లిస్ట్‌లో రోహిత్ టాప్‌లో ఉన్నాడు. తాజాగా రోహిత్ ఓ ప్రైవేట్ ఈవెంట్‌లో పాల్గొన్నాడు. ఇందులో అతడికి ఆసక్తికరమైన ప్రశ్న ఎదురైంది. ఎవరి బౌలింగ్‌లో సిక్స్‌లు కొట్టేందుకు ఆసక్తి చూపిస్తారు అని యాంకర్, రోహిత్ శర్మను ప్రశ్నించారు. దీనికి హిట్‌మ్యాన్ ఏ బౌలర్ పేరును చెప్తాడు ఎలా స్పందిస్తాడో అని ఆసక్తిగా చూశారు. కానీ, రోహిత్ ఆన్సర్ అత్యంత ఆసక్తిగా ఉండడం విశేషం. మరి అతడు ఏమన్నాడంటే"నిజంగా చెబుతున్నా, నేను ప్రతీ బౌలర్ బౌలింగ్‌లో హిట్టింగ్ ఆడడానికి ఇష్టపడతాను. ప్రత్యేకంగా ఫలానా బౌలర్ అని ఏమీ లేదు. క్రీజ్‌లో నా మైండ్‌సెట్ ఎప్పుడూ ఒకేలా ఉంటుంది. హిట్టింగ్ ఆడేందుకే ఇష్టపడతాను. నా ముందు ఎవరు ఉన్నారు ఎవరు బౌలింగ్ చేస్తున్నారు అనేది నేను అస్సలు పట్టించుకోను. ప్రతి మ్యాచ్‌లో ప్రతి బౌలర్‌పైనా ఎదురు దాడి చేసేందుకు ప్రయత్నిస్తాను" అని రోహిత్ రిప్లై ఇచ్చాడు. దీంతో ఆడిటోరియం అంత చప్పట్లతో మార్మోగిపోయింది. అలాగే మరో ఆసక్తికర ప్రశ్నకు కూడా రోహిత్ సమాధానమిచ్చాడు. 'టీమ్ఇండియా డ్రెస్సింగ్ రూమ్‌లో మీరు సరదాగా, జోకులు వేసుకుని, నవ్వుకోవడానికి ఎవరి రూమ్‌కు వెళ్తారు' అని అడిగారు. దీనికి రోహిత్ "ఈ విషయంలో ఒకే వ్యక్తి కాదు. నేను అందరితో కలిసిపోతాను. కానీ నవ్వుకునేందుకు మాత్రం శిఖర్ ధావన్ చాలా ఫన్నీగా ఉంటాడు" అని చెప్పాడు. దీంతో రోహిత్- ధావన్ బాండింగ్ బాగుందని హిట్‌మ్యాన్ ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. అయితే 2013 నుంచి వన్డే ఫార్మాట్‌లో కొన్నేళ్లపాటు రోహిత్-ధావన్ ఓపెనింగ్ చేశారు. ఈ జోడీ జట్టుకు అనేక శుభారంభాలు ఇచ్చింది. రోహిత్ ఇప్పటివరకు ఇంటర్నేషనల్ కెరీర్‌లో 499 మ్యాచుల్లో 637 సిక్స్‌లు బాదాడు. టెస్టుల్లో 88, వన్డేల్లో 344, టీ20ల్లో 205 సిక్స్‌లు ఉన్నాయి. ఇక ఐపీఎల్‌లో 302 సిక్స్‌లు ఉన్నాయి. ఇవి కాకుండా దేశవాళీలో గణాంకాలు కూడా అద్భుతంగా ఉన్నాయి. ఇక అంతర్జాతీయంగా అత్యధిక సిక్స్‌లు బాదిన ప్లేయర్‌గా రోహిత్ టాప్‌లో ఉండగా, విండీస్ దిగ్గజం క్రిస్ గేల్ (553) రెండో స్థానంలో ఉన్నాడు. రోహిత్ శర్మ ప్రస్తుతం వన్డేల్లోనే ఆడుతున్నాడు. అయితే టీమ్ఇండియా తరఫున చివరిసారిగా మార్చిలో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో ఆడాడు. అప్పట్నుంచి ఇంటర్నేషనల్ క్రికెట్‌లో అతడు బరిలోకి దిగలేదు. ఇక అక్టోబర్‌లో ఆస్ట్రేలియా పర్యటనకు రోహిత్ సిద్ధం అవుతున్నాడు. ఈ టూర్‌లో భారత్ మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడనుంది. ఇందులో హిట్‌మ్యాన్ బరిలో దిగే ఛాన్స్ ఉంది. అందుకే రోహిత్ ప్రస్తుతం ఫిట్‌నెస్‌పై దృష్టిపెట్టాడు. ఈ నేపథ్యంలోనే సెప్టెంబర్ 13న బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌కు వెళ్లనున్నాడు. అక్కడ ఫిట్‌నెస్ టెస్టులో పాల్గొననున్నట్లు జాతీయ మీడియా కథనాల్లో వెల్లడించింది.

తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




# అభిమాని పట్ల చిరు ఆప్యాయత

## ఆదోని నుంచి సైకిల్‌పై వచ్చిన మహిళకు ఆదరణ

మహోన్నత వ్యక్తిత్వం, అపారమైన సేవాతత్వంతో కోట్లాది మందికి ఆదర్శంగా నిలుస్తున్న మెగాస్టార్ చిరంజీవి మరోసారి తన మానవతా హృదయాన్ని చాటుకున్నారు. ఆదోని పట్టణానికి చెందిన వీరాభిమాని రాజేశ్వరి, చిరంజీవిని ఒక్కసారి ప్రత్యక్షంగా కలవాలన్న ఆశతో సైకిల్‌పై హైదరాబాద్‌కి సాహసోపేతమైన యాత్ర ప్రారంభించారు. శారీరకంగా, మానసికంగా ఎన్నో కష్టాలు ఎదురైనా, చిరు మీద ఉన్న అపారమైన అభిమానమే ఆమెకు బలంగా నిలిచింది. ఈ విషయం తెలుసుకున్న చిరంజీవి, ఆమెను స్వయంగా ఆహ్వానించి, తన అభిమానానికి అద్భుతమైన గుర్తుగా చీరని బహుకరించారు. అలానే తన పిల్లల చదువుకి సంబంధించిన బాధ్యత తాను తీసుకుంటానని చెప్పారు. అయితే రాజేశ్వరి, తన పిల్లలతో కలిసి మెగాస్టార్‌ను కలిసిన సమయంలో చిరంజీవికి రాఖీ కట్టి, ఆయనను తన అన్నయ్యలా భావిస్తున్నట్టు- తెలిపారు. ఈ అనుబంధానికి స్పందించిన చిరు, ఆమెకు సాంప్రదాయబద్ధంగా చీరను బహుమతిగా ఇవ్వడం, ఆశీర్వాదాలు అందించడం జరిగింది. తన అభిమానిని భావోద్వేగంతో గుర్తించిన చిరంజీవి, రాజేశ్వరి పిల్లల విద్యా భారం తానే భరిస్తానని హామీ ఇచ్చారు. వారి భవిష్యత్తు వెలుగుల బాటలో సాగేలా చేయడమే తన బాధ్యతగా భావించారు. అభిమానులను కేవలం అభిమానులుగానే కాకుండా,



తన కుటుంబ సభ్యుల్లా చూసుకునే చిరంజీవి గొప్ప మనసుకు ఇది మరో బలమైన ఉదాహరణగా నిలిచింది. ఈ సంఘటనకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నెటిజన్లు చిరంజీవి పెద్ద మనసును ప్రశంసిస్తూ, తెరపై నటన ఒక్కటే కాదు - నిజ జీవితంలోనూ ఆయన ఓ మహామనిషి అని వ్యాఖ్యానిస్తున్నారు. ప్రస్తుతం చిరంజీవి విశ్వంభర సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ ప్రాజెక్ట్‌తో పాటు-, అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న 'మన శంకర వరప్రసాద్' చిత్రంతో కూడా ప్రేక్షకులను ఆకట్టు-కునేందుకు సిద్ధంగా ఉన్నారు. రెండు సినిమాలూ జెట్ స్పీడ్‌తో షూటింగ్ దశలో ఉన్నట్టు- సమాచారం.



# అఖండ-2 విడుదల మరింత ఆలస్యం

విజయవంతమైన 'అఖండ' చిత్రానికి కొనసాగింపుగా రూపొందుతున్న 'అఖండ 2: తాండవం' విడుదల వాయిదా పడింది. నిర్మాణానంతర పనుల కోసం అదనపు సమయం కేటాయించాల్సి రావడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్టుగా నిర్మాణ సంస్థలు ఓ ప్రకటనలో తెలిపాయి. బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. సంయుక్తా మేనన్ కథానాయిక. ఎం.తేజస్విని నందమూరి సమర్పణలో 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మిస్తున్నారు. సెప్టెంబరు 25న సినిమాని విడుదల చేయాలని ఇదివరకు నిర్ణయించిన సంగతి తెలిసిందే. అయితే, సినిమా స్థాయిని దృష్టిలో ఉంచుకుని మరింత నాణ్యమైన రీరికార్డింగ్, విజువల్ ఎఫెక్ట్స్ హంగుల్ని జోడించడం కోసం సినిమా విడుదలని వాయిదా వేస్తున్నట్టు- నిర్మాణ వర్గాలు తెలిపాయి. కొత్త విడుదల తేదీని త్వరలోనే ప్రకటిస్తామని పేర్కొన్నాయి. ప్రేక్షకులకు గొప్ప థియేట్రికల్ అనుభూతిని పంచడం కోసం విజువల్స్ పరంగా, స్కేల్ పరంగా రాజీపడకుండా మా బృందం పనిచేస్తోంది. 'అఖండ'కి కొనసాగింపుగా వస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి. అందుకు దీటు-గా చిత్రాన్ని మలచడంపై దృష్టి పెట్టామని నిర్మాణ వర్గాలు తెలిపాయి. యువ కథానాయకుడు ఆది పినిశెట్టి ఇందులో కీలక పాత్రని పోషిస్తున్నారు. సంగీతం తమన్ అందిస్తున్నారు.



# నివేద థామస్ కొత్త లుక్

కొందరు ఎంతగా నియంత్రించాలనుకున్నా అధిక బరువు సమస్య నుంచి బయటపడలేరు. అదే జాబితాలో ఉంది నివేద థామస్. ఈ బ్యూటీ తనదైన అందం, ప్రతిభతో పాటు మంచి మాట తీరుతోను అందరి హృదయాలను కొల్లగొడుతుంది. నివేద థామస్ ఒక మలయాళీ అమ్మాయి అయినా కానీ, తెలుగులో అద్భుతంగా మాట్లాడి మనసుల్ని గెలుచుకుంటుంది. అందుకే ఈ బ్యూటీ రేసులో వెనకబడటాన్ని అభిమానులు సహించలేకపోతున్నారు. అయితే నివేద ఇటీవల అవకాశాలు అందుకోలేకపోవడానికి కారణంఅధిక బరువు సమస్య అని చెబుతున్నారు.


ఇటీవల కొంతకాలంగా నివేద అదుపు తప్పి బరువు పెరగడం తీవ్ర ఆందోళనలకు కారణమైంది. ఇదే తీరుగా బరువు పెరుగుతూ ఉంటే, మునుముందు మమ్మీ, ఆంటీ పాత్రలకు కూడా ఎంపికవ్వడం కష్టమని అభిమానులు ఆందోళన చెందుతున్నారు. నివేద తిరిగి నిన్ను కోరి, బ్రోచేవారెవరురా లో కనిపించినట్టుగా హీరోయిన్ మెటీరియల్ లుక్‌తో కనిపించాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. కానీ నివేద మాత్రం దీనికోసం జిమ్ లో కసరత్తులు చేయకపోవడం, అదనంగా శ్రమించకపోవడం ఆశ్చర్యపరుస్తోంది. అయితే నివేద ఉన్నట్టుండి ఇటీవల కొత్త ఫోటోషూట్ తో అభిమానుల ముందుకు వచ్చింది. ఈసారి కొంత బరువు తగ్గి అందంగా కనిపించింది. లేటెస్ట్ ఫోటోషూట్ చూడగానే అభిమానుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. నివేద ఈజ్ బ్యాక్! అంటూ ఫ్యాన్స్ తమ ఫేవరెట్ నటికి వెల్ కం చెబుతున్నారు. 2025 గదర్ అవార్డుల్లో కనిపించిన రూపానికి ఇప్పటికి చాలా మెరుగ్గా కనిపిస్తోంది. ఇప్పుడు బరువు తగ్గింది. ఇంకా మునుముందు బరువు తగ్గేందుకు ఆస్కారం ఉందని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. నివేద ఇదే తీరుగా కసరత్తులతో మరింత స్లిమ్ గా మారాలని కోరుకుంటున్నారు. కెరీర్ మ్యాటర్ కి వస్తే ... ఇటీవల %-%35- చిన్న కథ కాదు%-% అనే చిత్రంలో ఒక స్కూల్ పిల్లాడికి తల్లిగా నటించిన నివేద థామస్ తన అద్భుతమైన నటనతో ఆకట్టుకుంది. ఈ సినిమాలో నటనకు గాను గద్దర్ అవార్డ్స్ లో ఉత్తమ నటి పురస్కారాన్ని గెలుచుకుంది. ప్రస్తుతం బరువు తగ్గుతోంది. మునుముందు ఇంకా స్లిమ్ గా మారి టాలీవుడ్ లో మరిన్ని చిత్రాల్లో నటించేందుకు అవకాశం ఉందని భావిస్తున్నారు.

# విశాల్, ధన్సిక నిశ్చితార్థం..



కోలీవుడ్ యాక్షన్ హీరో, విలక్షణ నటుడు విశాల్ తన పుట్టినరోజున అభిమానులకు తీపి కబురు అందించారు. తన ప్రేయసి, ప్రముఖ నటి సాయి ధన్సికతో ఆయన నిశ్చితార్థం శుక్రవారం ఘనంగా జరిగింది. చెన్నైలోని విశాల్ నివాసంలో జరిగిన ఈ వేడుకకు ఇరు కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరయ్యారు. ప్రస్తుతం ఈ జంట ఉంగరాలు మార్చుకుంటున్న ఫొటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. గత మే నెలలోనే తాము ప్రేమలో ఉన్న విషయాన్ని విశాల్, ధన్సిక అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. వాస్తవానికి, విశాల్ పుట్టినరోజైన ఈరోజే వీరి వివాహం జరగాల్సి ఉంది. అయితే, విశాల్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న నడిగర్ సంఘం (తమిళ నటీనటుల సంఘం) భవన నిర్మాణ పనులు ఇంకా పూర్తి కాకపోవడంతో పెళ్లిని వాయిదా వేసుకున్నట్లు తెలుస్తోంది. ఆ భవనం నిర్మాణం పూర్తయిన తర్వాతే పెళ్లి చేసుకుంటానని విశాల్ గతంలో ప్రకటించారు. ఇక నటి సాయి ధన్సిక విషయానికొస్తే, జూనియర్ ఆర్టిస్ట్‌గా కెరీర్ ప్రారంభించి తన ప్రతిభతో ఎదిగారు. సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన 'కబాలి' చిత్రంలో ఆయన కూతురి పాత్రలో అద్భుతంగా నటించి దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ సినిమా తర్వాత ఆమెకు తమిళంతో పాటు తెలుగులోనూ వరుస అవకాశాలు వస్తున్నాయి. ప్రస్తుతం ఇద్దరూ తమ కెరీర్‌లో బిజీగా ఉండగా, త్వరలోనే వీరి పెళ్లి తేదీని ప్రకటించే అవకాశం ఉంది.

# శివాజీ మూవీలో అందుకే విలన్‌గా నటించలేదు: సత్యరాజ్



తలైవర్ సూపర్ స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా వచ్చి బ్లాక్ బస్టర్ అందుకున్న చిత్రం శివాజీ. కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన ఈ చిత్రానికి శంకర్ దర్శకత్వం వహించాడు. ఈ సినిమాలో విలన్‌గా సుమన్ నటించాడు. అయితే ఈ సినిమాలో విలన్ పాత్రకి మొదటగా సత్యరాజ్‌ని అనుకున్న విషయం తెలిసిందే. కానీ అనుకొని కారణాల వలన ఈ ప్రాజెక్ట్ నుంచి సత్యరాజ్ తప్పుకున్నాడు. దీంతో మీడియాలో రజనీకి, సత్యరాజ్‌కి గొడవ అయ్యిందని అందుకే ఈ సినిమా చేయడానికి సత్య రాజ్ ఒప్పుకోలేదని అప్పట్లో వార్తలు వచ్చాయి. అయితే దాదాపు 18 ఏండ్ల తర్వాత ఈ వివాదంపై తాజాగా స్పందించాడు నటుడు సత్యరాజ్. తాను శివాజీ సినిమా ఎందుకు చేయలేదు అనే కారణాన్ని వెల్లడించాడు. శివాజీ సినిమా నేను ఒప్పుకోకపోవడానికి బలమైన కారణముంది. నా కెరీర్ అప్పుడప్పుడే మొదలైంది. అప్పుడే హీరోగా నటించడం గుర్తింపు రావడం జరుగుతుంది. ఆ సమయంలో శంకర్ నా దగ్గరికి వచ్చి విలన్ రోల్ ఆఫర్ చేశాడు. నేను అప్పుడు విలన్‌గా అంగీకరించి ఉంటే తర్వాత నాకు అన్ని విలన్ పాత్రలే దొరికేవి. అందుకే శంకర్ ఇచ్చిన ఆఫర్‌ని రిజెక్ట్ చేశాను. అయితే నేను రిజెక్ట్ చేసిన అనంతరం మీడియాలో చాలా రూమర్లు వచ్చాయి. కానీ అవేవి నిజం కాదు. అంటూ సత్యరాజ్ చెప్పుకోచ్చాడు. దాదాపు 38 ఏళ్ల తర్వాత రజనీ, సత్యరాజ్ కలిసి 'కూలీ' సినిమాలో నటించారు. ఈ సినిమాకు లోకేశ్ కనగరాజ్ దర్శకత్వం వహించగా.. ఇటీవలే విడుదలై మంచి విజయాన్ని అందుకుంది.

------



# నాగ్ బర్త్‌డే స్పెషల్ మ్యాష్ అప్ విడుదల

టాలీవుడ్‌లో ఎంతోమంది హీరోలున్నప్పటికీ గ్రీకువీరుడు, మన్మధుడు, కింగ్ అనగానే గుర్తొచ్చేది మాత్రం నాగార్జుననే. నటనలో శివ నుంచి మొదలు ఇక తనకు తిరుగులేదని నిరూపించుకున్నాడు. 66 ఏళ్ల వయసులోనూ భిన్నమైన పాత్రలు ఎంచుకుంటూ వరుస సినిమాలతో అలరిస్తున్నాడీ హీరో. శుక్రవారం అక్కినేని హీరో పుట్టినరోజు సందర్భంగా అన్నపూర్ణ స్టూడియోస్ ఓ స్పెషల్ మ్యాష్‌అప్ వీడియోను విడుదల చేసింది. ఇప్పటి వరకూ ఆయన చేసిన సినిమాల్లోని కొన్ని పాత్రల ఫేమస్ డైలాగులతో చేసిన ఈ వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656